ఆదివారం

ప్రజాశక్తి

ఫిబ్రవరి 16, 2003

పరవళ్ళు తొక్కుతున్న ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఉద్యమం

హ్యాపీ బర్త్‌డే

(16-2-2003 నుండి 22 --2003 వరకు)

షేక్ రోషన్
1॥సం,16. 2. 2002
మెహెరున్- జాఫర్‌సాదిక్
పర్చూరు- ప్రకాశం

సిహెచ్. శ్రీదేవి
1॥సం,16. 2. 2002
కృష్ణవేణి-త్రినాథరావు
ఆదిత్య నగర్-శ్రీకాకులం

ఎ.స్ఫూర్తి
3॥సం, ఫిబ్రవరి,2000
జ్యోతి- రఘు
తడ్కపల్లి-మెదక్



వి.నీరజ్
2॥సం,16. 2. 2001
కల్పలత- రామాచారి
పెబ్బేరు-మహబూబ్‌నగర్

రుత్విక్(మిట్టు)
2॥సం,16. 2. 2001
కవిత- శ్రీనివాస్
హైదరాబాద్

బి.సరిత
8॥సం,18. 2. 1995
హేమి-రెడ్డినాయక్
అక్కారం-మహబూబ్‌నగర్

జవహర్(భాగ్యరాజు)
5॥సం,19. 2. 1998
సుజాత-వెంకటేశ్వరరావు
రాణీగారితోట- విజయవాడ



షాజిద్
3సం॥, 20.2.2002
ఖాజాబీ- ఖాసిం
డోన్- కర్నూలు



ఇ.సాయితరుణ్
3సం॥, 20.2.2000
భవాని- దయాకర్
నెల్లూరు

ఎస్‌విఆర్‌కె.తేజస్వి
5సం॥, 21.2.2002
సూర్యకళ-బాలవిజయ్
కోటఉరట్ల-విశాఖ

లోబ్లడ్ షుగర్‌కు సహజమైన ఇన్సులిన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మధుమేహ నిపుణులు డాక్టర్ ఆర్థర్ ట్యూశ్చర్ అతిగా సింథటిక్ ఇన్సులిన్ (human insulin) వాడకంపై హెచ్చరికలు చేశారు. దీనికి బదులుగా తక్కువ ఖర్చుతో లభించే సహజమైన ఇన్సులిన్ (animal source insulin) వాడితే, ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పడిపోయే బ్లడ్ షుగర్ లెవల్ ప్రమాదాన్ని నివారిస్తుంది.

ఇలా ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో బ్లడ్ షుగర్ లెవల్ పడిపోతే హైపర్‌గ్లైకేమియా అనే పరిస్థితికి దారి తీయవచ్చును. ఇంకా పరిస్థితి విషమించినట్లయితే పక్షవాతం ఎపిలిప్టిక్ ఫైవ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులకు దారి తీయడమేకాక, ఒక్కోసారి నిద్రలోనే మరణము సంభవించవచ్చునని స్విట్జర్లాండ్‌లోని బెర్న్ విశ్వవిద్యాలయానికి చెందినడాక్టర్ ఆర్థర్ ట్యూశ్చర్ హెచ్చరించారు. ఈ స్థితిని తొందరగా గుర్తించటము అంతగా సులభం కాదు, దురదృష్టవశాత్తు సింథటిక్ ఇన్సులిన్ వల్ల ఈ ప్రమాదం చాలా ఎక్కువ.



ప్రపంచవ్యాప్తంగా ఇన్సులిన్ మార్కెట్‌లో 94 శాతం తమ చేతులలో ఉంచుకున్న బహుళజాతి కంపెనీలు సింథటిక్ ఇన్సులిన్ సహజమైన ఇన్సులిన్ కన్నా మంచిదని చెబుతూ, మార్కెట్‌లో నుండి సహజమైన ఇన్సులిన్‌ను తొలిగిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశంలో ఉన్న దాదాపు రెండున్నర కోట్ల మధుమేహ వ్యాధిగ్రస్థులలో 60 శాతానికి పైగా అతి తక్కువ ఆదాయం కలవారే, అయినప్పటికీ వారు ఎక్కువ ఖర్చుతో ఈ సింథటిక్ ఇన్సులిన్‌ను కొనక తప్పటం లేదు. 2025 సంవత్సరానికి ప్రపంచములోనే అధికంగా దాదాపు ఆరు కోట్ల మధుమేహ వ్యాధిగ్రస్థులు ఉంటారని అంచనా వేయబడుతున్న మనదేశంలో ఒక వియల్ సింథటిక్ ఇన్సులిన్‌కు రెండు వందలు ఖర్చు అవుతుంది, ఇది సహజమైన ఇన్సులిన్ ధరకు దాదాపు రెట్టింపు...

మధుమేహ వ్యాధిగ్రస్థులకు సింథిటిక్ ఇన్సులిన్ వాడకమువల్ల ఏ విధమైన బాధలు లేవన్నది నిజమే అయినా, అంతకన్నా మంచిది, తక్కువ ఖర్చుతో, క్షేమకరమైన ఇన్సులిన్ లభిస్తే దానిని ఎంచుకునే హక్కు వ్యాధిగ్రస్థులకు ఉండాలని ఆయన అన్నారు. వ్యాధిగ్రస్థుల స్థితిని నిలకడగా కాపాడడమేకాక వారికి సరైన ఇన్సులిన్‌కు సంబంధించిన సమాచారాన్నిచ్చి అవగాహన కల్పించవలసిన బాధ్యత డాక్టర్లపై ఉందని ఆయన అన్నారు. ఇన్సులిన్‌కు సంబంధించిన సమాచారాన్నిచ్చి అవగాహన కల్పించవలసిన బాధ్యత డాక్టర్లపై ఉందని ఆయన అన్నారు. ఇన్సులిన్ వాడకం వల్ల జరిగే రియాక్షన్, కొన్నిసార్లు వ్యాధిగ్రస్థునికి ఎంతో ప్రమాదం జరుగుతుంది. దీనిని నివారించటానికి, రక్తంలో చక్కెర స్థాయిని పెంచటానికి కొద్దిగా కార్బోహైడ్రేట్ పదార్థాలను లేక భోజనానికి, విశ్రమించటానికి మధ్య సమయంలో కొద్దిగా ఆహారపదార్థాలను తింటూ వుండాలని సింథటిక్ ఇన్సులిన్ ప్రవేశానికి 30 ఏళ్ల ముందే 1953లో తన దయాబెటిక్ మాన్యువల్‌లో డాక్టర్ జోస్లిన్ చెప్పారు. చెమటలు పట్టడం, వణుకు, అతి ఆకలి, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆందోళన, ఏకాగ్రత లోపించటం లాంటివి మధుమేహవ్యాధి మొదటి లక్షణాలు కాగా, కోపము, నిస్పృహ, అకారణ నవ్వు, ఎవ్వరితో మాట్లాడకపోవడం, చూపు మందగించటం, ప్రమాదకరమైన పక్షవాతం, బ్రెయిన్ హైపర్‌గ్లైకేమియా ఈ వ్యాధి మలి లక్షణాలు. ఈ లక్షణాలను ఇతరులు గుర్తిస్తారు కాని వ్యాధిగ్రస్తులు తమకు తాముగా గుర్తించలేక పోతారు. ఇలా హైపర్‌గ్లైకేమియా లాంటి వ్యాధి లక్షణాలను తామే గుర్తించలేకపోవటం సింథటిక్ ఇన్సులిన్ వాడకము మొదలైన 80వ దశకం నుండి ఎక్కువైందని వైద్య నిపుణులు అంటున్నారు. సింథటిక్ ఇన్సులిన్ వాడకము ఎక్కువగా ఉన్న పాశ్చాత్యదేశాలలో ఇది మరీ ఎక్కువ. ప్రపంచములో 94 శాతం ఇన్సులిన్ మార్కెట్‌లో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న మూడు ముఖ్య కంపెనీలు తమ ప్రయోజనార్థం సింథటిక్ ఇన్సులిన్‌ను మాత్రమే ప్రోత్సహిస్తున్నాయి. ఈ విషయాలపై మందుల పరిశ్రమ వర్గాలలో, రెగ్యులేటరీ ఏజెన్సీలు పెద్ద ఎత్తున పరిశోధనలు జరపవలసిన ఆవశ్యకత ఉన్నా, ఎవరూ ముందుకు రావటం లేదని డాక్టర్ కార్ఫ్‌మ్యాన్ విచారాన్ని వెలిబుచ్చారు. ఈ రకమైన ఇన్సులిన్ కనుగొన్న మేధావులు బెస్ట్, బాంటింగ్‌లు. వారు తమ పేటెంట్లను వ్యాధిగ్రస్థులకై టోరంటో విశ్వవిద్యాలయానికి అంకితం చేశారు. వారి స్ఫూర్తికి అది విరుద్ధం.

కొంతమంది వ్యాధిగ్రస్థులు (సహజమైన ఇన్సులిన్‌ను మానివేసి సింథటిక్ ఇన్సులిన్ మొదలు పెట్టగానే వారిలో హైపర్‌గ్లైకేమియా లక్షణాలు మొదలైన ఉదంతాలు ఉన్నాయి. నివారణ లేని హైపర్‌గ్లైకేమియా కు సంబంధించి వ్యాధిగ్రస్థులలో అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. అదేవిధంగా, తక్కువ ఖర్చుతో లభించి, ఎంతో మేలు కల్గించే సహజ ఇన్సులిన్ గూర్చి కూడా తెలియచేయడం భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎంతో ముఖ్యం. ◆

అంపశయ్య నవీన్

నష్టాల ఊబిలో ఆర్టీసి

"ఆర్టీసీ ఛార్జెస్ మరోసారి పెరిగాయి చూశారా?" అంటూ వచ్చాడు మిత్రుడు సాంబశివరావు.

"అవును... ఆర్టీసీని మూతవెయ్యడానికి ప్రభుత్వం వారు తీసుకున్న మరోచర్య ఇది" అన్నా నేను.

"ఆర్టీసి మూతపడ్తుందంటారా?"

"పడకేం చేస్తుంది? ఆల్‌రెడీ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేవారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఛార్జెస్ పెంచారు కాబట్టి ఆ సంఖ్య ఇంకా పడిపోతుంది. ఆర్టీసీ ఇప్పటికే 240 కోట్ల నష్టంలో కూరుకుపోయింది. త్వరలోనే ఈ నష్టం ఇంకా పెరిగిపోతోంది..."

"ఒకప్పుడు యే ఆర్టీసీ బస్సు చూసినా ప్రయాణీకులతో కిటకిటలాడ్తుండేది. ఇప్పుడు యే బస్సు చూసినా ఖాళీగానే కనిపిస్తున్నది - ఆర్టీసీ బస్సులిలా ఖాళీగా కనిపిస్తాయని నేనైతే కలలోకూడా ఊహించలేదు. ఇంత మార్పుకు కారణాలేమిటంటారు"

"కారణాలు స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి కదా... ప్రభుత్వమే ఒక పథకం ప్రకారం ఆర్టీసీలో ప్రయాణం చేసే వాళ్ళ సంఖ్యను తగ్గించింది. ప్రైవేట్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది. ఇవ్వాళ్ళ ఎక్కడ చూసినా ప్రైవేట్ వాహనాలే. జీపులు, కార్లు, ఆటోలు ఆర్టీసీ వారు వసూలు చేస్తున్న ఛార్జెస్ కంటే తక్కువ ఛార్జీలకే ప్రయాణీకుల్ని వాళ్ళగమ్యస్థానాలకు తీసికెళ్తున్నారు. ప్రయాణీకులివ్వాళ్ళ యే బస్సు స్టాపుల్లో కూడా బస్సులకోసం ఎదురుచూడటంలేదు, వాళ్ళు బస్సు స్టాపుల దగ్గరకు వచ్చారో లేదో వెంటనే వాళ్ళను యే ఆటో వాడో, జీపువాడో వచ్చి ఎక్కించుకుంటున్నారు. అందువల్ల దగ్గరదగ్గరున్న ఒక ఊర్నించి ఇంకో ఊరికి వెళ్ళడానికివ్వాళ్ళ ప్రయాణీకులు బస్సుల కోసం వెయిట్ చెయ్యడం లేదు. యే బస్సు స్టాపు దగ్గర చూసినా ఎన్నో ఆటోలు, ఎన్నో జీపులు కనిపిస్తున్నాయి. సిటీలో అయితే ఒకప్పుడు సిటీ బస్సులనిండా ప్రయాణీకులు కనిపించేవాళ్ళు. ఇవ్వాళ్ళ ఆ పరిస్థితి లేదు. ఆటో వాళ్ళు చాలా తక్కువ ఛార్జెస్‌కే ప్రయాణీకుల్ని తీసికెళ్తున్నారు. దగ్గర దగ్గరుండే ప్రదేశాల విషయంలో ఆటోలు, జీపులు ఆర్టీసి ఆదాయానికి గండికొట్తోంటే దూర ప్రాంతాల విషయంలో ప్రైవేట్ లగ్జరీ బస్సులు ఆ పనిచేస్తున్నాయి. ఉదాహరణకు విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళాలంటే ఇవ్వాళ్ళ ఆర్టీసీ బస్సులమీద ఆధారపడాల్సిన అవసరం లేదు. ప్రైవేట్ బస్సులు లగ్జరీ కోచెస్‌ని ఎన్నో సౌకర్యాలతో ఇంచుమించు ఆర్టీసీవాళ్ళు వసూలు చేస్తున్న ఛార్జెస్‌కే ప్రయాణీకులను తీసికెళ్తున్నాయి. ఆ బస్సుల్లో కళ్ళు జిగేలుమనిపించే షోకుల నెన్నింటినో అమరుస్తున్నారు. వీడియో కాసెట్స్‌తో ఎన్నో సినిమాలను చూపిస్తున్నారు. దాంతో మన ప్రయాణీకులు ప్రైవేట్ బస్సుల్లోనే ప్రయాణం చెయ్యడానికిష్టపడ్తున్నారు. ఇలా ఒక పక్క ప్రైవేట్ వాహనాలను ప్రోత్సహిస్తూ ఆర్టీసీకి నష్టాలొస్తున్నాయి కాబట్టి దాన్ని ప్రైవేట్ పరం చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది - ఆర్టీసి అతిపెద్ద ప్రభుత్వ సంస్థల్లో ఒకటి... కొన్ని లక్షలమంది ప్రజలు ఆర్టీసి మీద ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆధారపడి బతుకుతున్నారు. అలాంటి సంస్థను దివాలా తీయించడం ఎంత ఘోరం!"

"ప్రైవేట్ బస్సుల వాళ్ళు ప్రయాణ ఛార్జెస్‌ని పెంచకుండానే అదనపు సౌకర్యాలు కల్పిస్తోంటే ఆర్టీసీ వాళ్ళేమో గత ఆరేళ్ళలో ఐదుసార్లు చార్జెస్‌ను పెంచెయ్యడమేమిటి? ప్రయాణీకుల సంఖ్య తగ్గిపోతున్నపుడు ఛార్జెస్‌ను తగ్గించాలేగానీ పెంచడమేమిటి? అది ఆత్మహత్యా సదృశంకదా! ఆర్టీసి స్టాఫ్ కూడా ప్రయాణీకులతో చాలా దురుసుగా ప్రవర్తిస్తారనీ, ఆర్టీసీ బస్సుల్ని వాళ్ళ స్వంత ఆస్తుల్లా చూసుకుంటారనే విమర్శకూడా తరచూ వినిపిస్తుంటుంది కదా.. అదే ప్రైవేట్ వాళ్ళయితే ప్రయాణీకుల్ని చాలా మర్యాదగా చూసుకుంటారుకదా... దీన్ని గురించి మీరేమంటారు?"

"ఆర్టీసి స్టాఫ్‌లో ఇపుడు చాలా మార్పు కనిపిస్తున్నది. నేను మొన్ననే ఆర్టీసి బస్సులో చాలా దూరం ప్రయాణం చేశాను. ఇవ్వాళ్ళ ఆర్టీసీ డ్రైవర్లూ, కండక్టర్లూ ప్రయాణీకులతో చాలా మర్యాదగా మాట్లాడుతున్నారు. ఎక్కడ ప్రయాణీకులు కనిపించినా బస్సాపి వాళ్ళను బతిమిలాడి బస్సెక్కించుకుంటున్నారు. ఇక ఛార్జెస్‌ని గత ఆరేళ్ళలో ఎందుకు పెంచారంటే ఆర్టీసీ యాజమాన్యం చెప్పే కారణమేమిటంటే గత ఆరేళ్ళలో డీజిల్ ధరలు కూడా ఆరుసార్లు పెరిగాయికదా అని. ప్రభుత్వం వారు నిజంగా ఆర్టీని రక్షించదల్చుకుంటే ఎన్నో మార్గాలున్నాయి. ప్రైవేట్ బస్సుల్ని అనుమతించకూడదు. అడ్డగోలుగా పెరిగిపోతున్న ఆటోలనూ, జీపులను కూడా నియంత్రించాలి. ఆటో డ్రైవర్లూ, జీపు డ్రైవర్లూ శక్తికిమించిన ప్రయాణీకుల్ని తమ వాహనాల్లో కూర్చోబెట్టుకొని చాలా వేగంగా వెళ్ళిపోతున్నారు. ఒకర్ని మించి ఒకరు వేగంగా వెళ్ళాలని, ఎక్కువమంది ప్రయాణీకుల్ని తీసుకెళ్ళాలని వాళ్ళు ఒకరితో ఒకరు పోటీ పడ్తున్నారు. దీనివల్ల ఎన్నో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఎంతో మంచి ప్రాణాలు పోతున్నాయి. యాక్సిడెంట్స్ విషయానికొస్తే ఆర్టీసి బస్సులు చాలా బెటర్. ఆర్టీసి డ్రైవర్లు బస్సుల్ని జాగ్రత్తగా నడుపుతారు. అందుకని ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల్లో వెళ్ళడమే క్షేమం. వరల్డ్‌బాంక్, ఐ.ఎం.ఎఫ్ వారు ప్రతీ ప్రభుత్వ సంస్థనూ ప్రైవేటీకరించమని మన ప్రభుత్వాలమీద ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్ళు అప్పిచ్చేవాళ్ళు కాబట్టి, వాళ్ళు అప్పులివ్వకపోతే మన ప్రభుత్వాలకు దిక్కులేదు కాబట్టి వాళ్ళు చెప్పినట్టు వింటున్నారు" అన్నాను నేను. ◆

క్కలు కలుపుతారా!



ప్రసవించే పాత్ర!

ఓసారి నసీరుద్దీన్ వాళ్ల ఇంటికి బంధువులొచ్చారు. వారందరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి నసీరుద్దీన్ దగ్గర పాత్రలు లేవు. ఆ ఊరి జమీందారు యింటికి వెళ్లి ఓ పెద్ద పాత్రను ఇమ్మంటాడు. దానికి ఆయన అద్దె చెల్లించమంటాడు. సరేనని తీసుకుంటాడు నసీరుద్దీన్. కొద్దిరోజుల తర్వాత నసీరుద్దీన్ జమీందారు దగ్గరకు వెళ్లి ఆయన ఇచ్చిన పాత్ర ప్రసవించిందని చెప్పి తన జేబులోంచి ఓ చిన్న పాత్ర తీసి ఇస్తాడు. జమీందారు ఎంతో సంతోష పడిపోయాడు. తర్వాత నసీరుద్దీన్ జమీందారు దగ్గర సెలవు తీసుకుని



వెళ్లబోతుండగా 'ఇదిగో నసీరుద్దీన్! నీవు నా దగ్గర తీసుకున్న పెద్ద పాత్రను మాత్రం జాగ్రత్తగా కాపాడు. మరిన్ని పిల్లలు పెట్టేట్టు చూడు' అని చెప్పాడు. దానికి నసీరుద్దీన్ 'తప్పకుండా! మీరు దానిమీద బెంగ పెట్టుకోకండి' అని చెప్పి వెళ్లాడు. కొద్ది రోజులయ్యాక నసీరుద్దీన్ విచారంగా వచ్చి 'జమీందార్‌గారూ! ముందు మీరు నన్ను క్షమించానని చెప్పండి. ఇంత ఘోరం జరుగుతుందనుకోలేదు. మీరు ఇచ్చిన పాత్ర ప్రసవించలేక చనిపోయిందండీ' అని పెద్ద పెట్టున ఏడ్చాడు. దానికి జమీందారు కోప్పడి 'పాత్రలు ఎక్కడైనా చస్తాయా?' అనడుగుతాడు. అంతటితో ఆగక న్యాయాధికారి దగ్గరకు వెళతాడు. జరిగినదంతా చెబుతాడు. అప్పుడు నసీరుద్దీన్ 'మరి పాత్ర ప్రసవించినప్పుడు చనిపోవడంలో అసాధ్యమేముంది?' అంటాడు. కనీసం శవాన్నయినా పంపమంటాడు జమీందారు. దానికి నసీరుద్దీన్ పాత్ర చనిపోగానే దహన సంస్కారాలుకూడా చేసేశానని చెప్పాడు. తీర్పు వినడానికి వచ్చిన జనాలు జమీందారుకు బుద్ధి చెప్పడానికే నసీరుద్దీన్ ఇలా చేశాడని నవ్వుకుంటూ తిరిగి వెళ్లిపోయారు. ఊరి ప్రజలందరి ముందు తన పిసినిగొట్టుతనం బయటపడినందుకు జమీందారు అవమానంతో కుంగిపోయాడు.

నియర్ చందమామ వస్తోందోచ్!

హాయ్!

తొమ్మిది సంవత్సరాల లోపు చిన్నారులకు ఓ శుభవార్త చెప్పనా! మీకోసం ందమామ రాబోతోంది. మార్చి నెలనుంచే మీ ముందుకు వస్తోంది. ల్స్, కథలు... వుంటాయి. ఒక్కో పుస్తకం ఖరీదు పది రూపాయలు. మీకు చూడాలని ఆతృతగా వుందా. అయితే ...చందమామ ఇండియా లిమిటెడ్, న్స్ ఆఫీసర్స్ కాలనీ, ఎక్కతూతంగల్, చెన్నై-600 097కి రాయండి. గా శాంపిల్ పుస్తకం అందుతుంది. సరేనా!!

కలం స్నేహం

వినాష్
.4 సం॥
వ తరగతి
) చూడడం, పెయింటింగ్ వేయడం, న్యూస్ వడం.
ామా : ఎ.అవినాష్, సన్నాఫ్ ఎ.రాజిరెడ్డి, 382 / పి / 102, చంపాపేట్, హైదరాబాదు.

నూష
2 సం॥
తరగతి
వీ చూడడం, స్కిప్పింగ్, రన్నింగ్, టెన్నికాయిట్ ఆడడం.
ామా : పి.అనూష, డాటరాఫ్ పి.భాస్కర్‌రెడ్డి, 3వ వార్డు, చీరాల.

పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

?	లము
	నుక
	పరి
	టుక
	వేం

గతవారం జవాబులు

క	వి
దే	
భా	
మా	
తా	
రా	

అంతా సరిగ్గానే వుందా!

హాయ్...

పక్కనవున్న సరళరేఖలు, చతుర్భుజాలు వంకరగా వున్నట్లు కనిపిస్తున్నాయి కదూ. నిజానికి ఇవన్నీ సరిగానే వున్నాయి. అవునూ! మీరు 'బాలనేస్తాలు' పేజీ అంతా చదువుతున్నారా! మన ఒప్పందం ప్రకారం చదవాలికదా. అయినా మీరు మంచి పిల్లలుకదా. చక్కగా చదువుతారని, మీకిష్టమైన శీర్షికలలో పాల్గొంటారని నా నమ్మకం. మళ్లీ వచ్చే వారం మీకు ఓ మంచి మేజిక్ గురించి చెప్తానే.



మేజిక్! మేజిక్!!

కాంట్రాక్టు ఫైలూ... ప్రైవేటు కొలూ..!



రుక్మిణి

"బావోయ్... మన తూరుపు పొలం ఈసారి ఎవడికి కాంట్రాక్టుకిస్తావ్.. రావులోరి సంగయ్య అడుగుతండు - నీ ఇష్టం!" సోమయ్య హడావుడిగా వచ్చీరాంగానే అడిగాడు. పచ్చబాబు పండ్లు పటపట కొరికి తమాయించుకున్నాడు.

"ఒరే గాడిదా.. పొలాన్ని కాంట్రాక్టుకియ్యడం ఏందిరా? ఛ... ఛ.. బుర్రలేదు- దాన్నీ 'కౌలు' కివ్వడం.. ఏదీ.. 'కౌలు' - అర్థమైందా?" వివరించాడు-

"అర్ధమయిందిగానీ.. గదే.. కౌలో... కాంట్రాక్టో.. ఎవడికిస్తున్నావూ అని!"

"అరె... మళ్ళా కాంట్రాక్టురంటావేందిరా.. కౌలు.. కౌలు... కౌలు...

"సర్సరే.. కౌలో.. కాంట్రాక్టో... !" సోమయ్య మాట పూర్తిగాక ముందే బాబుగారికి కోపం నసాళానికంటి వరస బూతులకు తగులుకున్నాడు - ఈ హడావుడి చూసి బాబుగారి భార్య గబగబా బయటకు వచ్చింది.

"సోద్యం.. గింతదానికి అంతలావున అర్సుకోవాల్నా... అరవాల్నా? అసలు కాంట్రాక్టేందీ.. కౌలేందీ!" ఓ కుర్చీలాక్కుని కూలబడింది - సోమయ్య మిడిగుడ్లేసుకుని చూస్తూ నుంచున్నాడు.

"అదికాదే.. పొలాలను కౌలుకిస్తాం.. తోటలను కౌలుకిస్తాం..

"మరి పెద్దబజార్లో మన ఇంటి వాటా పోర్షన్లు 'కౌలు'కే గదానండీ ఇచ్చిందీ"! ఆవిడనంగానే పచ్చబాబు మళ్ళా పళ్ళు పటపటలాడించాడు - సోమయ్య మిర్రి మిర్రి చూశాడు.

"మిడిమేళం... ఇళ్ళను కౌలుకివ్వరే.. అద్దెకు.. రెంట్.. అద్దెలకు అగ్రిమెంట్లు చేసుకుంటారు - అర్థమైందా? అరె.. అంతా అజ్ఞానపు సరుకు తయారయింది కొంపలో...!" ఓ చుట్ట అంటించి ఓ పీకుపీకి నింపాదిగా.. సోక్రటీసులా వారి అమాయకత్వాన్ని జాలిగా చూశాడు.

"సర్సరె.. మరైతే మరిపుడు మనం ప్రైవేటు మనుషులవా.. కాంట్రాక్టు మనుషులవా గది చెప్పండి ముందు!" భార్యగారు సుతారంగా అడిగేసరికి బాబుగారు వండ్లుకొరకడం లాభం లేదని ఊరుకున్నాడు.

"ప్రైవేటు మనుషులేందే? మనం ప్రైవేట్.. మరి ఉద్యోగస్తులు గవర్నమెంటు మనుషులు.. మన కొండయ్యగారు టీచరు.. నర్సింహ ఆఫీసరు.. పుల్లారావు డాక్టరు.. అట్లా అన్నమాట..

"ఆహాఁ.. మన డాక్టరు సదానందం.. వాడిసంగతో.. వాడు డాక్టరైనా ప్రైవేటు మనిషి గదా...!" పచ్చబాబు ఆవిడగారివంక గౌతమ బుద్ధుని ఫోజులో చూశాడు...

"అవునే.. గవర్నమెంటు డాక్టర్లూ... ప్రైవేటు డాక్టర్లు ఉంటారన్నమాట...!"

"కాంట్రాక్టు డాక్టర్లన్నమాట!" భార్యగారు దీర్ఘం తీసింది.

"అర్రె... బుర్రల్లేవు.. అవసరం పడినపుడు ఒప్పందం మీద 'కాంట్రాక్టులు' కుదుర్చుకుంటాం! తర్వాత కాన్సిల్! మళ్ళా ఒప్పందం.. మళ్లా కాన్సిల్.. కాంట్రాక్టంటే గదీ!"

"మరీ ప్రైవేటంటే-?" ఆవిడ గారు మహామొండికేసింది.

"అబ్బా.. వినవే... పెళ్ళి కాక ముందు నువ్వూ -నేనూ.. ఎవళ్ళకు వాళ్ళం ప్రైవేటు.. ఈ సోమయ్యగాడు నా బామ్మర్ది కాదన్నమాట... వాడూ ప్రైవేట్..!" అరిచాడు.

"అదెట్లా బావా.. మరి మనది జన్మజన్మల సంబంధం అని చెప్పినవు గద! మళ్ళా నన్ను ప్రైవేటంటే నేను ఊర్కోను!" వాడు మంకుగా గోలకు తగులుకున్నాడు.

"నేనసలు పుట్టిందే మీకోసమైతే నన్ను 'ప్రైవేటు' అంటారేంది కర్మ.. ఓహో.. అంటే తమరికి ప్రైవేటు ఖాతాలజాబితా కూడా వుంద..న్నమాట! సర్సరె...!" ఆవిడగారు మూతి మూడు వంకర్లు త్రిప్పింది-పచ్చబాబుకు అరికాలిమంట నెత్తికెక్కడమే కాదు.. కోపంతో చిందులు తొక్కాడు.

"అరెబే.. వూరికే ఉదాహరణ.. అరె.. వినండ్రి.. జపాన్‌లో కాంట్రాక్టు పెండ్లిల్లున్నాయి - మనం పోయి దర్జాగా రెణ్ణెల్లకో... ఆర్నెల్లకో ఎవరో ఒకర్ని కాంట్రాక్టు క్రింద పెండ్లి చేసుకుని మిడకవచ్చు.. హాయిగా గడపొచ్చు... మళ్ళా మనం తిరిగీ వాళ్ళని వదిలించుకుని వచ్చేయొచ్చు... గవీ...

"మరి 'ప్రైవేటు' అంటేనో.." సోమయ్య తిరకాసుగా అడిగాడు.

"అదీ అంతే! అద్సరేగానీ.. అరె... అసలు మీకు పన్లేం లేవా... ఇవ్వాళ నావెంట బడి ప్రైవేటూ.. కాంట్రాక్టూ అని తగులుకున్నారు...ఆఁ..!"

పచ్చబాబు మాట ముగించేలోగానే యాద్గిరి - జక్కులోడు మరికొంత మంది గుంపుగా వచ్చేసరికి బాబుగారికి మహదానందమై గంభీరంగా మారిపోయాడు.

"ఏం లేదుబాబుగారూ.. పగలూ రాత్రీ ఇండ్లమీద పడి బొగ్గుగని కార్మికుల్ని పోలీసులు పట్టకపోతున్నారాయె! వాళ్లేమో భయానికి చీకటి అర్రల్లో దాంకుండి పోతున్నారు!" యాద్గిరి వివరించాడు.

"అరె. డ్యూటీ అంతా దినాంలో సొరంగంలో.. చీకట్లో.. మరిగిపుడేమో పోలీసు అరెస్టులు.. అన్యాయం సార్! వాళ్ళ కోరికలు తీర్చాలె!" జక్కులోడు మటమటలాడుతూ అన్నాడు.

"అరె.. అదేంది.. మేనేజిమెంటు వాళ్ళ తొమ్మిది పది కోర్కెలు తీరుస్తా నంటుంది గదా!

"అదే చిక్కు... ఆ సర్ఫేష్ మైనర్ సంగతేంది.. దాన్ని కాంట్రాక్టుకు దెచ్చి పనికి తగిలిచ్చిరి - ఇపుడేమో యం.డి.గారు అట్లాంటివే పదో పన్నెండో ఏకంగా కొని పారేస్తానంటున్నాడు గదా! గదేంది? కార్మికుల్ని యాడికాడికి ఉద్యోగాల్నుండి పీకేసే మిషన్లు ఎందుకు? ఏం అవసరం? వీఆరెస్సు అవసరం లేదు - ఇన్నేండ్ల నుండి కంపెనీ లాభాల్లోనే నడిచె.. ముందు ఆ మిషన్ను పీకి పారనూకితే చాలు...

"అబ్బా.. అది కాంట్రాక్టు.. ప్రైవేటు చేయడం లేదు.. కాదు!" బాబుగారు చాలా అసహనంగా అన్నాడు.

"సర్సరె... అది 'ప్రైవేటువాడితోని కాంట్రాక్టు' అంతేగదా!" యాద్గిరి మెలిక పెట్టాడు - బాబుగారు చప్పున 'అవునవును'అని తడబడి నాలిక్కరుచుకున్నాడు.

"ఏవండోయ్! మన ఇద్దరం ముందు ప్రైవేట్ అయినా కంట్రాక్టుల ప్రకారం పెళ్ళయినాక గవర్నమెంటు కిందికి మారిపోతాం గదా.. మనం విడిపోవాల్నంటే కోర్టేగదా..!" గుమ్మం దగ్గర భార్యగార్ని ఉరిమి చూసి బాబుగారు తమాయించుకున్నారు.

"అమ్మగారు చెప్పింది చాలా కరక్టు - ప్రపంచ బ్యాంకోడుతోని బాబుగారు ప్రైవేటుగా కాంట్రాక్టు కుదుర్చుకున్నది నిజం! ఇట్లాంటి మిషన్లు 'ప్రైవేటు కాంట్రాక్టని' చెప్పి తెచ్చి వాళ్ళని ఉద్యోగాల్నుండి పీకిపారేయడం... గనులన్నిటినీ అమ్మిపారేయడం..ఖతం..!"

"అబ్బెబ్బే.. ఎవర్నీ పీకెయ్యరయ్యా.. గ్యారంటీ.. అది ప్రైవేటు కాదు. కంట్రాక్టు..." అయితే బాబుగారి మాటల్ని లెక్కచేయకుండా యాద్గిరి రెచ్చిపోయాడు..

"సర్సరె.. ఒకపని చేయరాదండీ... మన ముఖ్యమంత్రి పదవినీ.. మరి ఇతర మంత్రుల సీట్లనూ ఓ ఆర్నెల్ల కోసం కాంట్రాక్టుకిచ్చెయ్యండి- అసలు విషయం.. ఇంతకు ముందే మన గవర్నమెంటు అన్ని డిపార్టుమెంట్లనీ విదేశీ కన్సల్టెన్సీలకు ప్రైవేటుగా కాంట్రాక్టుకు ఇస్తిరాయె! యంత్రాంగం నడిపేది వాళ్ళేనాయె! కాంట్రాక్టు గవర్నమెంటు.."

"మరి వీళ్ళంతా ఎందుకటా?" జక్కులోడు అమాయకంగా అడిగాడు.

"కాంట్రాక్టుగా సాగి అది ప్రైవేటు పరం అయితే మన మంత్రులందరూ వీఆరెస్సు తీసుకుని వీధులవెంట బడాలి - గంతే!"

బాబుగారి భార్యగారు మాత్రం చప్పట్లు చరిచింది!

◆

ప్రమర

ఇంటిపోరు... వర్ధిల్లాలి!

ఇంటిలోన పోరు ఇంతింత కాదయా అని వేమన పద్యాన్ని వినే వుంటారు కదా. మా నాన్న ఆ పద్యాన్ని రోజుకో పదిసార్లయినా వినిపించేవాడు. ఆడాళ్ల గొడవ పడలేమని ఎప్పుడూ అంటుండే వాడు. కాని అమ్మకు చెప్పకుండా ఏమీ చేసే వాడు కాదు. అలా అని ఆమె చెప్పేదంతా వినేవాడా అంటే అదీ వుండేది కాదు. తను ఏం చేయాలో ఒక పద్ధతి అనుకుని అక్కడ నుంచి వచ్చి దాన్ని ఆమె ముందు పెట్టే వాడు. అసలు ఎక్కడ మాట్లాడుతున్నా ఇంట్లో వాళ్లు ఏమంటారో కదా అని ఓ మాట అడ్డం వేస్తుండేవాడు. ఇదంతా ఎందుకు స్వామీ అన్న వాళ్లకు సమాధానంగానే పై పద్యం చెప్పేవాడన్నమాట. ఇంట్లోపోరు తట్టుకోలేము కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా ఇదంతా చేస్తున్నానని సారాంశమన్నమాట.

ఉద్దేశం మంచిదైతే ఫలితం కూడా బావుంటుంది. ఫలితం కావాలి కాని అసలు ఉద్దేశం చెబితే పలచనై పోతామనుకుని లోపలి మాట కాకుండా పైకి ఇంకోటి చెప్పినా దొరికిపోకతప్పదు. మా నాన్నను చూస్తే నాకెప్పుడూ అదే అనిపించేది. అమ్మ అభిప్రాయం కావాలి. కాని ఆ మాట తిన్నగా అడిగి తెలుసుకునే పద్ధతికి ఆయన సంప్రదాయం అడ్డు అవుతుంది. ఆడపెత్తనం తంబళ్ల దొరతనం కుదరదంటుంటాడు. పెళ్లాంతో సంప్రదించడం హోదాకు తగని పనిగా కనిపిస్తుంది. అందుకే ఇలా మాట్లాడుతుంటాడు. బయట తటస్థ పడేవాళ్లు కూడా చాలా మంది ఇలాగే చేస్తుంటారు. మీ ఆవిడను లేదా మిస్సెస్‌ను అడిగిచెప్పు అనడం అవతలి వారి పురుషత్వానికి ఒకింత భంగకరంగా భావిస్తారు. మాట్లాడి చెప్పండి అంటారే కాని భార్యను అడగమని సూటిగా చెప్పరు. పై ఆఫీసరును అడిగి చెబుతామని, కొలీగ్స్‌ను అడిగి చెబుతామని చెప్పగలరుగాని భార్యతో మాట్లాడి చెబుతామనడానికి చాలా మందికి అహం అడ్డు వస్తుంటుంది. వారు చెప్పేది తేలిగ్గా ఆమోదించలేరు. ఒకవేళ ఆమోదించినా నేరుగా చెప్పడానికి సంకోచం. అందుకే అటూ ఇటూ తిప్పితామే స్వంతంగా నిర్ణయం తీసుకున్నట్టు లేదా మరేవో కారణాలున్నట్టు నటిస్తుంటారు. బయట ఒక నిర్ణయం తీసుకుని ఇంట్లోకి వచ్చి పెళ్లాంతో మాట్లాడిమార్చుకోవడం ఏదో తక్కువ స్థాయి పని అన్నట్టు మన సినిమాలలో కూడా అపహాస్యంగా చూపిస్తుంటారు.

ఈ విధమైన కారణాలవల్లనే పతిదేవుళ్లు చాలా మంది భార్యలతో ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించడానికి విముఖంగా వుంటారు. గొడవ రాకుండా ఆపడానికే మాట్టాడుతున్నట్టు ఫోజు పెడతారు. ఇందాక చెప్పుకున్న తరహా పద్యాలు కూడా దట్టిస్తారు.

ఇంతకూ ఆడవాళ్లు చేసే "గొడవ"లు ఏమై వుంటాయి అని చూస్తే చాలా వరకూ ఇంటి బాగోగుల కోసమే వుంటాయి. ఏదో కొనాలని, లేదా వున్నది జాగ్రత్త చేసుకోవాలని, ఫలానావాళ్లతో వియ్యం వద్దని, ఫలానా వాళ్ళతో సంబంధం కలుపుకోవడం మంచిదని ఇలాటివే వారి అభిప్రాయాలు, అభ్యంతరాలు. మూఢ నమ్మకాల ప్రభావం వల్ల పెళ్లిళ్లు పేరంటాలకు సంబంధించి పట్టు పట్టే ఆడవాళ్లు, ఇతరుల ముందు ఘనంగా కనిపించాలని ఆరాట పడేవాళ్లు కూడా వుండొచ్చు. కాని ఇవేవైనా ఇంటికి సంబంధించినవే కాని స్వంతానికి కాదు. సమాజంలో ఏ భావాలు ప్రధానంగా చలామణి అవుతుంటే వాటి ప్రభావమే వాళ్లపైనా పడుతుంటుంది. ఆ విధంగా తామూ వుండాలని అనుకుంటూ అందుకు ఆటంకాలు ఎదురైతే తమ పద్ధతుల్లో నిరసన తెల్పుతూ ఘర్షణ పడుతూ వుంటారు. ఇదే మన వాళ్ల దృష్టిలో ఇంటి లోన పోరు. చెప్పేమాట మంచిదైతే వినాలి. కాదంటే నచ్చచెప్పాలి. అంతేగాని నోర్మూసుకుని వుండాలంటే కుదురుతుందా? పోరాటం లేనిదే జీవితం లేనప్పుడు బయట జరిగే పోరాటం ఇంట్లో మాత్రం లేకుండా వుంటుందా? పోరాటమే లేకుంటే జీవితం నిస్సారమై పోదా? మంచి చెడ్డలు చూడకుండా పతి ప్రతి మాటకూ తల వూపడమే పనిగా పెట్టుకుంటే 'ఇల్లు-ఇల్లాలు' ఏమై పోతాయి? కనుక ఇంటిలోన పోరు వుండాల్సిందే. అదే లేకపోతే మగ మహారాజుల అవకతవక పనులకు అంతుంటుందా? ఈ 'పోరాటాల' వల్ల జరిగే మంచిని వదలి పెట్టి గొడవను మాత్రమే చూపించడం ఆడవాళ్లకు అన్యాయం చేయడమే. తమ తప్పు నిర్ణయాలు చక్కదిద్దుకోవడానికి, అసలు బతుకులే దిద్దుకోవడానికి ఇంటిలోనపోరు ఎలా తోడ్పడిందో మగవాళ్లు చిత్తశుద్ధితో నిజాయితీగా ఒప్పుకుంటే చెప్పుకుంటే ఇంటిలోన పోరు ఎంత అవసరమో అర్థమవుతుంది.

ఎప్పుడో గురజాడ అప్పారావు కన్యాశుల్కంలోనే అగ్నిహోత్రావధాన్లు అర్ధాంగి కూతురు బుచ్చెమ్మకు ముసలి వాణ్ని కట్టబెడితే నూతిలో దూకి చస్తానని బెదిరిస్తుంది. చాలా విషయాల్లో తమ భర్త కన్నా ముందుండి ఆలోచిస్తుంది. ఖడ్గతిక్కన పోరాటం విరమించి వస్తే భార్య పౌరుషం రగిలించి పంపిస్తుంది. నీరసపడిన వీరులు, కవులు, నాయకులు ఎందరో భార్యల పోరాటాల ప్రేరణల వల్ల మళ్లీ తమ స్థానాలు కాపాడుకోగలిగారనేది చరిత్ర చెప్పే సత్యం. ఇవన్నీ చూడకుండా సోక్రటీస్ భార్య ఆయన నెత్తిన ఏదో పోసిందని, జైమినీ భారతంలో ఉద్దాలకుని భార్య వేధించిందని ఇలాటి కథల దగ్గరే ఆగిపోతే ఎలా కుదురుతుంది? కనుక ఇంటిలోన పోరు ఇంతింత కాదయా అనే బదులు ఇంటిలోనపోరు అవసరం ఇంతింత కాదయా అని దీన్ని మార్చి రాయవలసి వుంటుంది.

◆



శిల్పకళకు అండ దోమకొండ

ఎన్.లక్ష్మణ్

నిజాం నవాబుల పాలనలో ప్రాభవం కోల్పోతున్న ఆంధ్ర సాహితీ వైభవానికి జీవం పోసిన వారు దోమకొండ సంస్థానాధీశులు.



నిజామాబాద్ జిల్లాలోని ఇందూరు, బాల్కొండ, కైలాస్ సంస్థానాల్లాగానే దోమకొండ సంస్థానం కూడా పేరెన్నికగన్నది. సాహిత్యానికి, వ్యవసాయానికి సమ ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక మేళవింపుతో పరిపాలన సాగించిన ప్రభువులు దోమకొండ సంస్థానాధీశులు. శతాబ్దాల కిందట ఆధునిక వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు. కవివరులకు ఆశ్రయం కల్పించినట్లుగానే కృషీవలురను కూడా ప్రోత్సహించారు. ఈ సంస్థానాధీశులు ఎన్నో చెరువులను త్రవ్వించి, వేలాది ఎకరాల పంట భూములకు సాగునీటి సౌకర్యం కల్పించారు. ఆ రోజుల్లో మామిడి తోటలు దాదాపు వంద వరకూ ఉండేవి. వందలాది కుంటలు, చెరువులు వారి హయాంలోనే నిర్మించారు. కామారెడ్డి, బీబీపేట, ఎల్లారెడ్డి, బుంగం పల్లి, దోమకొండ గుండ్ల చెరువు, కుది చెరువు తదితరాలు వీరు నిర్మించిన వాటిలో ప్రధానమైనవి.

దోమకొండ ప్రధాన రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనూ, కామారెడ్డికి 10 కి.మీ. దూరంలోనూ ఉంది. దోమకొండ రెడ్డి రాజులు గతంలో ఉన్న కోట స్థానంలోనే 18వ శతాబ్దంలో కోటను నిర్మించారు. కోట ప్రధాన ముఖద్వార నిర్మాణ శైలిలో అసఫ్ జాహీల ప్రభావం ఉంది. కోట బురుజులు చతురస్రాకారంగానూ, వలయాకారంగానూ ఉన్నాయి. కోట లోపల రెండు రాజ భవనాలు, ఆలయ సముదాయం ఉన్నాయి. అక్కడి శివాలయంలో కాకతీయ వాస్తురీతి ద్యోతకమవుతుంది. తెలంగాణ సంస్థానాల రక్షణ వాస్తుకళకు దర్పణంగా ఈ కోట ఉంటుంది.

పద్నాలుగవ శతాబ్ది చరిత్రకు ప్రతీకగా నిలుస్తున్న దోమకొండ సంస్థానం ఆంధ్ర సాహిత్యానికి విశిష్ట సేవలు అందించింది. 15వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం ప్రారంభం వరకు ఎంతో మంది సాహితీవేత్తలకు, కవిపండితులకు ఈ సంస్థానం చేయూతనిచ్చి ప్రోత్సహించింది. తెలుగు భాషతో పాటు ఉర్దూ, అరబ్బి, పారశీక భాషలను కూడా ఆదరించి ఆ రోజుల్లోనే భిన్న మత సమైక్యతకు ఈ సంస్థానం పాటుపడింది.

మొదట భిక్కనవోలు కేంద్రంగా ఉన్న ఈ సంస్థానం తన రాజధాని రథాల రామారెడ్డి పేటకు, అక్కడి నుంచి దోమకొండకు మార్చినట్టు తెలుస్తోంది. భిక్కనవోలు కేంద్రంగా పని చేసిన ఈ సంస్థానాన్ని భిక్కనవోలు సంస్థానంగా పిలుస్తారు. అప్పటి భిక్కనవోలును ఇప్పుడు భిక్కనూరుగానూ, అప్పటి రథాల రామారెడ్డిపేటను ఇప్పుడు రామారెడ్డిగానూ పిలుస్తున్నారు. ఆ సంస్థానాన్ని పరిపాలించిన వారి పేరిట ఈ ప్రాంతంలో అనేక పట్టణాలు, గ్రామాలు విలసిల్లుతున్నాయి. రాష్ట్రకూటుల కాలం నుంచి నాటి ఆలయాలు, చారిత్రక వైభవానికి ప్రత్యేకంగా కట్టిన కట్టడాలు ఈ సంస్థానంలో కనిపిస్తాయి. 1425వ సంవత్సరం పాకనాటి రెడ్డి వంశానికి చెందిన కామినేని వంశీయులు ఈ కాలంనాటి పాలకులని చారిత్రక ఆధారాల ద్వారా స్పష్టమవుతున్నది.

వారు నిర్మించిన దోమకొండలోని అద్దాలమేడ అపురూప శిల్ప కళా వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నది. రేచండ గోత్రీకులైన కామినేని వంశీయులు తమ సంస్థానాన్ని ఆంధ్ర భారతిగా తీర్చిదిద్దారు. 1530 నుంచి 1595 మధ్య కాలంలో పట్టమెట్ట సోమనాథ సోమయాజి అనే

పండిత కవి ఘడియకు నూరు పద్యాలు రచించే చతురత కలవాడు. ఆయన "సూత సన్నిమోత" అనే ఏడు ఆశ్వాసాలుగల పద్య కావ్యాన్ని సరళమైన పదజాలంతో అందర్నీ ఆలోచింపజేసేట్లు రచించి అప్పటి భిక్కనవోలు సంస్థాన ప్రభువు రామిరెడ్డికి అంకితమిచ్చాడు. అలాగే వేముగల్లు రాజు ఆశ్రయం పొందిన కొరవి గోపరాజు 12 ఆశ్వాసాల 'సింహాసన ద్వాత్రింశక' కథా కావ్యాన్ని రచించాడు. 15వ శతాబ్దంలోని వేముగల్లు అనంతరం చేముగల్లుగానూ, తర్వాత భీంగల్‌గానూ పేరొందింది. దోమకొండ సంస్థానాన్ని 21 సంవత్సరాల పాటు పరిపాలించిన రాజేశ్వరరావు బహదూర్ రామాయణ, మహాభారత కావ్యాలను ఉర్దూ భాషలోకి అనువదించారు. దోమకొండ ప్రభువులు ఆధ్యాత్మిక చింతన కల్గినవారు. ఈ సంస్థానాధీశులు 11వందల సంవత్సరాల క్రితం అచ్చెరువొందే శిల్పకళా నైపుణ్యంతో మహాదేవుని ఆలయం, చాముండేశ్వరి ఆలయం, శివ మందిరాలను నిర్మించారు. దోమకొండలో 10 ఎకరాల విస్తీర్ణంలో కోటగడి నిర్మించారు. దోమకొండ సంస్థానాధీశులు ఇలవేల్పుగా సిద్ధిరామేశ్వర స్వామిని కొలిచేవారు. భిక్కనూరులోని సిద్ధి రామేశ్వరాలయం నేటికీ గుర్తింపు పొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ◆



మొన్న బెన్‌జాన్సన్

నిన్న మారడోనా

నేడు వార్నే



మారడోనా



వార్నే

కె.బాలాజీ రెడ్డి

క్రికెట్‌లోకం నివ్వెరపోయింది. క్రికెట్ క్రీడాభిమానులు మాన్పడిపోయారు. తన లెగ్‌బ్రేక్స్‌తో ఎంతటి బ్యాట్స్‌మెన్‌నైనా బోల్తా కొట్టించే ఆస్ట్రేలియా లెజెండ్ లెగ్ స్పిన్నర్ షేన్‌వార్నే డోపింగ్ టెస్టులో క్లీన్‌బౌల్డ్ కావడం ఎంత విచిత్రం. వారెవ్వా వార్నే! అని ముద్దుగా పిలుచుకునే అభిమానుల నుండి ఔరా వార్నే అనిపించుకునే స్థితికి రావడం నిజంగా దురదృష్టకరం. తానే పాపం ఎరుగనని, అమాయకుడినని షేన్ వార్నే చెపుతున్నాడు. ఎసిబి నిర్వహించిన డోపింగ్ టెస్టులో వార్నే నిషిద్ధ డైయురెటిక్స్ అయిన హైడ్రోక్లోరోథియాజైడ్, అమిలోరైడ్ ఔషధాలు వాడినట్లు నిర్ధారణ కావడం ప్రపంచ క్రికెట్ అభిమానులను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆస్ట్రేలియాలో ముక్కోణపు టోర్నీ సందర్భంగా భుజం గాయంతో వైదొలిగిన వార్నే నొప్పి తగ్గేందుకు వాడినట్లు చెబుతున్న మందులే అతని క్రీడా జీవితంపై చెరిగిపోని మచ్చ వేశాయి. ఒకవేళ 'బి' శాంపిల్స్‌లో అతను నిర్దోషి అని తేలితే తేలవచ్చు. కానీ ఇప్పుడు పడిన మచ్చ అంత తేలిగ్గా మాసిపోయేది కాదు. క్రికెట్‌లో డోపింగ్ టెస్టులు ప్రవేశపెట్టిన తరువాత పట్టుపడిన తొలి క్రికెటర్‌గా అతని పేరు ఈ ఆట చరిత్రలో లిఖితమై పోయినట్లే. ఈ విధంగా టోర్నీ మధ్యలో డోపింగ్ టెస్టులో పట్టుబడి వైదొలిగిన ప్రముఖ క్రీడాకారుల్లో వార్నే మూడోవాడుగా నిలుస్తాడు. ముందుగా నిషేధానికి గురైన అథ్లెట్ బెన్ జాన్సన్ (కెనడా) గుర్తుకు వస్తాడు. జాన్సన్ 1988 సియోల్ ఒలింపిక్స్ సందర్భంగా వంద మీటర్ల పరుగులో కొత్త ప్రపంచ రికార్డు (9.79 సెకన్లు) సృష్టించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే డోపింగ్ టెస్టులో అతను నిషిద్ధ స్టానోజోలోల్ స్టెరాయిడ్స్ వాడినట్లు తేలింది. దీంతో అతని స్వర్ణం పోయింది. మళ్లీ క్రీడల్లో పాల్గొనకుండా వేటుపడింది. అతని కోచ్ చార్లీ ఫ్రాన్సిస్ ప్రోద్బలమే ఇందుకు కారణమని తరువాత కెనడా ప్రభుత్వ విచారణలో తేలింది. ఫలితంగా కోచ్‌పై జీవితకాల వేటు పడింది. ఫుట్‌బాల్ పేరు చెప్పగానే కొందరు ప్రముఖ క్రీడాకారుల పేర్లు అలా గుర్తుండిపోతాయి. అందులో అర్జెంటీనాకు చెందిన డీగో మారడోనా ఒకరు. 1986లో అర్జెంటీనా వరల్డ్‌కప్ గెలుచుకోవడానికి మారడోనా ప్రతిభే కారణమంటే అతిశయోక్తి కాదు. కానీ అలాంటి క్రీడాకారుడు 1994లో అమెరికాలో జరిగిన ఫుట్‌బాల్

బెన్‌జాన్సన్

వరల్డ్‌కప్ సందర్భంగా అవమానకర రీతిలో వైదొలిగాల్సి వచ్చింది. తొలి లీగ్ మ్యాచ్‌లో గ్రీస్‌పై అర్జెంటీనా 4-0తో గెలుపొందింది. ఇందులో మారడోనా చేసిన అద్భుతమైన గోల్ కూడా ఉంది. అయితే వెనువెంటనే డోపింగ్ టెస్టులో దొరికిపోయాడు. దీంతో టోర్నీ నుండి తప్పించి స్వదేశానికి పంపివేశారు. 15 నెలల నిషేధపు వేటుతో ఆటకు దూరమయ్యాడు. ప్రస్తుతం వార్నే ఉదంతం కూడా ఇదే రీతిలో జరగడం విశేషం. కాగా వీరి ముగ్గురికి ఓ పోలిక ఉంది. అదేమంటే క్రీడా మైదానంలోనేకాక ఇతరత్రా కూడా వివాదాల్లో కూరుకుపోవడం. ఈ విషయంలో బెన్ జాన్సన్ కాస్తంత మెరుగు. మారడోనా వివాదాలు అన్నీ ఇన్నీ కావు. ఇక వార్నే చరిత్రా అంతే. మైదానంలో ప్రత్యర్థిని ఎంతగా భయపెడతాడో బయటా అతని ప్రవర్తన అలాగే ఉంటుంది. అయినా పలుమార్లు మందలింపులతోనే బయటపడ్డాడు. ముఖ్యంగా కొలంబోలో ఓ మ్యాచ్ సందర్భంగా పిచ్, వాతావరణానికి సంబంధించిన సమాచారం అందజేసేందుకు భారతీయ బుకీ నుండి సహచరుడు మార్క్‌వాతో కలిసి ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే మందలింపు, జరిమానాతోనే అతను బయటపడ్డాడు. 2000 సంవత్సరంలో ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా ఓ మహిళతో టెలిఫోన్ సెక్సు సంభాషణలు చేసినట్లు అతనిపై ఆరోపణలు వచ్చాయి. అయినా ఆ ఉదంతం నుండి క్షేమంగా బయటపడ్డాడు. న్యూజిలాండ్ పర్యటన సందర్భంగా విలాసంగా సిగరెట్ తాగుతుండగా ఫోటోలు తీసిన ఫోటోగ్రాఫర్లపై విరుచుకుపడ్డాడు. అయినా ఆస్ట్రేలియా బోర్డు అతన్ని క్షమించేసింది. ఇంగ్లండ్‌లో గేలి చేసిన ప్రేక్షకులను వేలితో బెదిరించిన ఘనత అతనిది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం కూడా అతనికి పరిపాటి. అయినా జట్టులో కొనసాగుతూ వచ్చాడంటే విశేషమే. కానీ ఇప్పుడు మాత్రం అతనికి విషాదకర పరిస్థితి తప్పలేదు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) కొత్త నిబంధనల ప్రకారం వరల్డ్‌కప్‌లో డోపింగ్ పరీక్షలు తప్పనిసరి అయ్యాయి. ఈ ప్రకారం చిక్కిన మొదటి క్రికెటర్ కావడం ద్వారా కూడా వార్నే మరో రకమైన రికార్డు సృష్టించినట్లే. టెస్టుల్లో 491 వికెట్లు తీసుకున్న వార్నే వెస్టిండీస్ బౌలర్ వాల్ష్ అత్యధిక వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం ఖాయమని భావిస్తుండగా ఈ విధంగా డోపింగ్‌కు చిక్కి స్వదేశానికి చేరడం నిజంగా విషాదమే.

కాగా వార్నే ఉదంతం ద్వారా ఆస్ట్రేలియా మీడియా పక్షపాత ధోరణి మరోసారి స్పష్టమైంది. ఇతర దేశాల క్రీడాకారులు ఇలాంటి వివాదాల్లో చిక్కుకుంటే వారిని కాకుల్లా పొడిచే ఆస్ట్రేలియా మీడియా ఈ విషయంలో వార్నేను వెనుక వేసుకు రావడం గమనార్హం. శ్రీలంక ఆటగాళ్లకు వ్యతిరేకంగా జాత్యంహకారంతో వ్యాఖ్యలు చేసిన ఆటగాళ్లు ఉన్న జట్టు ఆస్ట్రేలియా జట్టు. వారిని స్వల్ప మందలింపుతో సరిపెట్టి కాపు కాచే పెద్దలు అక్కడ ఉన్నారు. కానీ మారిన ఐసిసి నిబంధనావళి నేపథ్యంలో తమ తప్పును కప్పిపెట్టుకునేందుకు వీల్లేని పరిస్థితిలో వార్నేను స్వదేశానికి పంపాల్సి వచ్చింది. ఏమైనా ఓ మహా క్రికెటర్ ఇలా డోపింగ్ పరీక్షలో పట్టుపడడం విచారకరం. ◆

వార్నే క్రీడా జీవిత విశేషాలు

పుట్టిన తేదీ : 13 సెప్టెంబర్ 1969 మెల్‌బోర్న్

ఆడిన జట్లు : ఆస్ట్రేలియా, విక్టోరియా, హాంప్‌షైర్

టెస్టులు: 1991-92లో సిడ్నీలో భారత్‌కు విరుద్ధంగా తొలి మ్యాచ్ ఆడాడు. మొత్తం 107 టెస్టులు ఆడి 491 వికెట్లు సాధించాడు.

యావరేజ్ : 25.71, ఉత్తమ

బౌలింగ్ : 8/71

వన్డేలు : 1992-93లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌పై తొలి వన్డే ఆడాడు. మొత్తం 291 వికెట్లు సాధించాడు.

యావరేజ్ : 25.82 , ఉత్తమ బౌలింగ్ : 5/33.

తెరిచిన డైరీ

ఎ. రవీంద్రబాబు

మూసిన డైరీని తెరిచి మరలా చదువుకున్నాను. అలా మూసి, మరలా తెరచి చదవడం అది అయిదోసారో, ఆరోసారో గుర్తులేదు. ఆ వాఖ్యలు నేను రాసినవే అయినా, మరలా మరలా చదవాలనిపిస్తుంది. దానికి కారణం వాటికి, ఈ జీవితాలకు తెగని సంబంధం ఉంది. అందువల్లే ఇంకోసారి చదువుకున్నాను.

పక్కన భార్య ప్రశాంతంగా నిద్రపోతున్నట్లనిపించింది. కొంత ఈర్ష్య పడ్డాను. ఉదయం నుండి ఆమె చేసిన చాకిరీ గుర్తొచ్చింది. గడియారంలో టైం పన్నెండవడానికి ఇంకా అయిదు నిముషాలుంది. పక్క రూంలో లైట్ వెలుగుతూనే ఉంది. నాకు తెలుసు ఆవెలుగులో వాడు అదే నా ఒక్కగా నొక్క కొడుకు పుస్తకాలను తింటున్నాడని. అవును వాడికలా తినాలని చెప్పింది నేనే. చెప్పడంలో తప్పు ఉందో లేదో అప్పటికి నాకు తెలీదు పూర్తిగా. వాడికి ఎమ్‌సెట్ పరీక్ష పట్టుమని పది రోజులు మాత్రమే ఉంది. వాడిని ఏ అమెరికానో పంపాలని నా ఆశ. పాపం చిన్నప్పటి నుండి నేను ఏది చదవమంటే అదే చదివాడు. ఎన్నిమార్కులు తెచ్చుకోమంటే అన్నే తెచ్చుకొనే వాడు. ఇప్పుడు ఈ ఎంట్రన్స్ కూడా నా ఇష్టప్రకారమే రాస్తున్నాడు. వాడి శ్రమ చూస్తుంటే తప్పక ర్యాంకు వస్తుందనిపిస్తుంది. షార్ట్ టరమ్ కోచింగైనా పదిహేను వేలు కట్టాను. పైగా ఇంటి దగ్గర కూడా చదువే వాడి పని.

ఆలోచన నుండి బయటపడి ఫ్యాను వైపు చూశాను. రౌండ్‌గా తిరుగుతూనే ఉంది. ఎదురుగా గడియారంలో ముళ్లు అవీ అట్లానే తిరుగుతున్నాయి. మరి మన జీవితాలు ఎట్లా తిరుగుతున్నాయి ?... అవును.. అన్నట్లు ఈ విశ్వంలో అన్నీ తిరగాల్సిందేనా? చలనం లేని రాళ్లు రప్పలు.. ఇవి తరగవు. నిజం. తిరగవు... ఛా... భూవే తిరుగుతున్నప్పుడు భూమిపై ఉండే అవి తిరగకుండా ఉన్నట్లా.. నా ఆలోచనలు నాకే పిచ్చిగా అనిపించాయి. నేను ఆలోచించాల్సింది జీవితం గురించి. అక్కడకే వస్తాను. ఈ ఆలోచన ఎందుకు వచ్చింది. అక్కడికే వస్తాను.

శ్రీను ఈ మధ్యే స్టేట్స్ నుండి వచ్చాడు. ఇక్కడే ఇల్లు కొని, ఈ రోజే ఇంట్లో చేరుతుంటే వెళ్లొచ్చాను స్కూలుకు సెలవు పెట్టి. శ్రీను నా ప్రాణ స్నేహితుడని చెప్పలేను కాని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు క్లాస్ మేట్. దాంతో దగ్గరితనం. శ్రీను మా స్కూలు హెడ్‌మాస్టరు గారి కొడుకు. దాంతో వాడ్ని అందరం గొప్పగా చూసే వాళ్లం. అదీగాక నాకు అంతగా కలివిడితనం ఉండేది కాదు. ఒంటరిగా ఉండటమే ఇష్టంగా ఉండేది.

పదో క్లాసు చదివేటప్పుడు ఒకసారి సోషలు మాస్టారు క్లాసులో ఒక్కొక్కర్ని లేపి "నువ్వు ఏం కావాలనుకుంటున్నావు?" అని అడిగితే "నేను టీచర్ని కావాలనుకుంటున్నాను" అని చెప్పాను. శ్రీను "మానాన్న ఏం చదవమంటే అది చదువుతాను" 'మా నాన్న ఇష్టం' అని చెప్పాడు. ఇద్దరికీ ఫస్టుక్లాసులు వచ్చాయి. వాళ్ళనాన్న ఇరవై వేలు ఫీజు కట్టి రెసిడెన్షియల్ కాలేజ్‌లో చేర్పించాడు. నేను మామూలుగా గవర్నమెంట్ కాలేజ్‌లో చేరాను. తర్వాత అప్పుడప్పుడూ కలుసుకున్నా. ఎమ్‌సెట్ రాయాలనీ, ఇంజనీర్ అవ్వాలనీ, ఇతర దేశాలు వెళ్ళాలనీ చెప్తుండే వాడు. మంచి ర్యాంకు రాలేదనీ, డొనేషన్ కట్టి ఇంజనీరింగ్ చేరాడని తర్వాత ఎవరో ఫ్రెండ్ చెప్పినట్లు గుర్తు. ఇంటర్ అవగానే నేను డిగ్రీ, తర్వాత బి.ఇడి. చేయడం వెంటనే జాబ్ రావడం, ఆపై పెళ్ళి అన్నీ వెంట వెంటనే జరిగిపోయాయి.

నేను ఉద్యోగంలో చేరిన సంవత్సరమే అనుకుంటా సెలవలకు ఇంటికి వస్తే అమ్మ చెప్పింది. "శ్రీను స్టేట్స్ వెళ్ళాడని" తర్వాత శ్రీను

గురించి నాకు తెలీదు. సంవత్సరం క్రితమే ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను.

రెండు రోజుల క్రితం అనుకోకుండా శ్రీను కలిశాడు. రోడ్డు మీద నడచి వెళ్తుంటే, కారాపి పలకరించాడు. వాడే నన్ను గుర్తు పట్టి, కారాపి మరీ పలకరించడం నాలో నాకే సంతోషం వేసింది. "ఎల్లుండి ఇంట్లో చేరుతున్నాం. గృహ ప్రవేశానికి నీవు తప్పకుండా రావాలి. పనిమీద అర్జంటుగా వెళ్తున్నా'నని చెప్పి ఇన్విటేషన్ నా చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు.

చిన్నప్పటి స్నేహితుడు. అందులోనూ ఇతర దేశాలలో ఉండొచ్చిన వాడు. వెళ్ళకపోతే బాగోదు. వెళ్ళడం నాక్కూడా కొంత స్టేటస్ అనిపించింది. వెళ్లాను ఇంక ఆలోచించకుండా.

పెద్ద హడావుడి లేదు. జనాలు తక్కువగానే ఉన్నారు. అదే శ్రీనును అడిగాను. ఏదో ముఖ్యమైన వాళ్ళను పిలిచాను అంటూ ఇల్లు మొత్తం తిప్పి చూపించాడు. ఇల్లన్నాక ఆ మాత్రం ఉండాల్సిందే అన్పించింది నాకు. శ్రీను క్లోజుగా ఉండటం నాకు చాలా సంతోషం వేసింది.

"పూర్తిగా ఊహ తెలిసీ తెలియని వయసులో ఏర్పడిన పరిచయాలు చాలా స్వచ్ఛమైనవిరా.. నిజమైన జీవితం అంటే చిన్నప్పుడు అనుభవించిందేరా. నేను మనసు బాగాలేనప్పుడు ఇప్పటికీ మన స్కూలు రోజుల్ని గుర్తు చేసుకుంటూ ఉంటాను. దాంతో మనసు ప్రశాంతత పొంతుతుంది." శ్రీను మాటలు వింటూ..

వీడేంటి అమెరికాలో ఆకాశం గురించో, వీడి జీవితం గురించో, అక్కడి రిచ్‌నెస్ గురించో చెప్తాడనుకుంటే ఇలా మాట్లాడుతున్నాడు అనుకున్నాను.

ఫంక్షన్ అయిన తర్వాత నన్ను వెళ్ళనీయకుండా ఆపాడు. స్కూలు ఫ్రెండ్స్ అందరినీ గుర్తు చేశాడు. ఎవరెవరు ఏం చేస్తున్నది అడిగాడు. నాకు తెలిసిన వరకు చెప్పాను. చిన్నప్పుడు స్కూల్లో దిగిన ఫొటోలన్నీ తీసి చూపించాడు. ఒక్కొక్క ఫొటో గురించి ఇద్దరికీ గుర్తుకొచ్చిన విషయాలన్నీ చెప్పుకొని నవ్వుకున్నాం. ఆ ఫొటోల పట్ల వాడికున్న శ్రద్ధ, అవి చూసి వాడు చెప్పే విషయాలు అన్నీ నాకు విచిత్రంగా తోస్తున్నాయి.

వీడేనా నిన్నటి వరకు విదేశాలలో ఉండొచ్చినవాడు అనుకున్నాను. అన్నీ పాతచింతకాయ పచ్చడిలా తోచాయి నాకు. వీడు, వీడి అమెరికా జీవితం గురించి మాట్లాడేమిటి అనుకుంటూ అదే విషయం అడిగాను. నేను అడగడంతోనే వాడి మొహంలో కొంత మార్పు వచ్చింది. అది గమనించినట్లే మరలా అడిగాను.

"అసలు అక్కడ్నించి ఎందుకొచ్చావు?"

అప్పటి వరకూ వాడిలో ఉన్న ఉత్సాహం, సంతోషం అన్నీ మాయ మయ్యాయి. వాడు చెప్పడం ప్రారంభించాడు.

"రోజంతా బిజీగా గడిచిపోయేది. కంపెనీలో కంప్యూటర్‌కు నాకు తేడా పెద్దగా ఉండేది కాదు. నా భార్యతో నేను సంతోషంగా గడిపిన రోజులు లేవనే చెప్పాలి. ఎప్పుడూ టెన్షనే. పిల్లలు చిన్న వాళ్లైనప్పుడు వాళ్ళతో గడపాలనీ, వాళ్ళ బోసి నవ్వుల్ని, చిలక పలుకుల్ని వినాలనీ ఎంతగా ఆరాటపడే వాడ్నో! ఇంటికొచ్చినా బ్రెయిన్‌లో ఆఫీసు పనుల ఒత్తిడి వల్ల కలిగిన విసుగు, చిరాకే ఉండేది. ఒక్క మాటలో చెప్పాలంటే అక్కడ నేను మనిషిని కాదు యంత్రాన్ని" శ్రీను ఆవేశంగా చెప్పుకుపోతూ ఉన్నాడు. ఇంతలో ఒకమ్మాయి రెండు గ్లాసుల నిండా జ్యూస్ తీసుకొచ్చి ఇచ్చింది.

"కూతురు... శిరీష... బి.ఎఫ్.ఎ. పెయింటింగ్ చేస్తుంది" అని పరిచయం చేశాడు.

"నమస్తే.. అంకుల్..." అని జ్యూస్ తాగిన గ్లాసులు తీసుకొని వెళ్ళింది.

ఎం.బి.ఏ.నో, ఎం.సి.ఏ.నో చదువుతుంటుంది అనుకున్న నేను అవాక్కయ్యాను. పెయింటింగ్... బొమ్మలు వేయడం.. అది కూడు పెడుతుందో, గుడ్డ పెడుతుందో నాకర్థం కాలేదు.

శ్రీను మరలా చెప్పడం ప్రారంభించాడు.

"ముఖ్యంగా ఇండియా నుండి వచ్చే వాళ్ళు క్రమంగా ఎక్కువయ్యారు. దీంతో కాంపిటీషన్ పెరగసాగింది. నేను పని చేసే కంపెనీలో ఎనిమిది మంది ఇండియన్స్ ఉండే వాళ్ళం. మమ్మల్ని

తక్కువగా ట్రీట్ చేసే వాళ్ళు కంపెనీలో వాళ్లు. అప్పుడు నాకు సరిగా అర్థం అయ్యేది కాదు.

ఇక్కడ వెట్టి చాకిరీకి, అక్కడ మా పనికి ఒక్కటే తేడా. అది మన దేశంలో మన వాళ్ళకి చేస్తాం. ఇది ఇతర దేశాల్లో పరాయి వాళ్ళకు చేస్తాం. అయితే దీనికి కూలీ ఎక్కువ. అయినా మన స్వేచ్ఛనీ, స్వాతంత్ర్యాన్నీ డబ్బుకు అమ్ముకోవడం ఎంతదారుణం చెప్పు. మన దేశాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలి గానీ, నాలా చదువుకున్న వాళ్ళందరూ పరాయి దేశానికి పడుపు వృత్తి చేస్తే... మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్ళందరూ వెర్రోళ్ళని అర్థమా..

అంతలో అటుగా వచ్చిన ఓ కుర్రవాడిని "ఇట్రారా" అని పిలిచి నన్ను పరిచయం చేశాడు.

"వీడు నా కొడుకు. ఎం.ఎ. సోషియాలజీ అయింది. ఇండియన్ ట్రెడిషన్‌కు సంబంధించి రీసెర్చ్ చేయాలని అనుకుంటున్నాడు" అని చెప్పాడు.

మన ఆంధ్రప్రదేశ్‌లో చరిత్రకే రోజులు చెల్లిపోతే సోషియాలజీలో రీసెర్చా! మనసులోనే ఆశ్చర్యపోయాను.

"మనల్ని, మన చుట్టూ ఉన్న ప్రజలను, ప్రకృతిని మరచిపోయి ఏం సాధించడానికిరా ఈ చదువులు.. వెండి మబ్బుల్ని, వాన చినుకుల్ని, పచ్చటి గరిక, పైరుల్ని చూసి ఆనందించలేని మనిషెందుకు చెప్పు. మనిషికి మనసుంది. ఆ మనసుకు స్పందన ఉంది. దాన్ని యంత్రంలా తయారు చేస్తే మనిషి రాయికీ ఏం తేడా ఉంటుంది ? మనిషిని మనిషే మర్చి పోయినప్పుడు జీవించడం దేనికి చెప్పు?" శ్రీనులోని భావుకత, సమాజ పరిశీలన నన్ను కట్టి పడేసి, నాలోని మనిషిని మనిషిగా తయారు చేస్తున్నట్లు అన్పించింది.

శ్రీను చెప్తూనే ఉన్నాడు.

"నా ఆలోచనలు తప్పని నేను అనుకోవడం లేదు. నా అనుభవం ద్వారా తెలుసుకున్నదేంటంటే.... ఇప్పుడున్న మన దేశ పరిస్థితుల దృష్ట్యా.. అమెరికాలో ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంటే ఒక ఎకరా సాగు చేసే ఇండియా రైతే గొప్పని. కంప్యూటర్ ఒక్క బియ్యపు గింజనూ తయారు చేయలేదు." అని నా వైపు చూసి...

"బోర్ కొట్టిస్తున్నానా.. ఇదంతా ఆవేశం కాదురా.. వేలం వెర్రిగా ఇతర దేశాలకు ఎగబడే వాళ్ళకు నిజం చెప్పాలనే తపన... మాస్టారిని కదా.. పదిమందికి చెప్తావని..."

శ్రీను మాటల్లో నాకు నిప్పులాంటి నిజం కనపడ్డది. రాత్రి వాళ్ళింట్లోనే భోజనం చేసి ఇంటికి వచ్చాను. దారంతా ఆ ఆలోచనలే. ఆ ఆలోచనలే డైరీలో అక్షరాలయ్యాయి. మరలా ఇంకొకసారి చదివాను.

'... విద్యంటే ధనమైన చోట... విద్యంటే రెసిడెన్షియల్ నిర్బంధాలైన చోట... విద్యంటే మేధోవలసలైన చోట విద్యంటే మెటీరియలిజం అయిన చోట... విద్య విద్య కాదు. బాల్యాన్ని జీవితాలను తినే చెదపురుగు

చదువంటే జీవితాన్ని జీవించడం నేర్పాలి. మనసుకు మంచు ముక్కలా కరిగిపోవడం అలవాటు చేయాలి. కొవ్వొత్తిలా వెలుగు పంచడం ఎలాగో చూపించాలి. ఎండలో నవ్వే - మల్లె పువ్వును చూసి ఎగిరి గంతేసేలా చేయాలి.

లేత బుగ్గలతో, పాలపెదాలతో, బోసి నవ్వులతో పుట్టిన పిల్లలు పెద్దవాళ్ళయ్యేసరికి ప్రేమించిన అమ్మాయిని నరికే వాళ్ళుగా.. భర్తకు విషం పెట్టి చంపే వాళ్ళుగా, కోడల్ని తగలబెట్టే అత్తలుగా.. ఎందుకు తయారవుతున్నారు? మానవీయ విలువలు నేర్పని చదువులు.. మనిషిని మనిషిగా నిలబెట్టలేని చదువులు మనకొద్దు..."

డైరీ మూసేసి ఫ్యాను వైపు చూశాను. తిరుగుతూనే ఉంది. ఒక్కసారి నా జీవితం. నా కొడుకు జీవితం గుర్తొచ్చింది. ఫ్యాను తిరుగుతూనే ఉంది.

"నువ్వు ఎంట్రన్స్ రాయొద్దు" అని వివరంగా చెప్పాను. వాడు వెళ్లి ప్రశాంతంగా నిద్రపోతానన్నాడు. నాకు సంతోషం వేసింది. తెల్లవారి ఓ సూర్యోదయం తప్పక అవుతుందని నాకూ తెలుసు. నా కొడుక్కూ తెలుసు.

ఈ సమాజానికెప్పుడు తెలియాలో!?!-

◆

స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహిళలు
రచన : సయ్యద్ నశీర్ అహమ్మద్
వెల : రూ.20
ప్రతులకు : ప్రజాశక్తి, విశాలాంధ్ర,మైత్రి, నవోదయ, దిశ, సంచార, అజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్

మంచి కృషి

స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహిళలు

బురఖాలు ధరించే ముస్లిం మహిళలకు ప్రపంచం తెలియదని భావించే వవారు అచ్చెరువొందే సంఘటనలలో పునర్ముద్రణకు నోచుకొన్న పుస్తకం భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం మహిళ. పుస్తక పఠనంపై ఆసక్తి సన్నగిల్లిన నేటి పరిస్థితుల్లో ఈ పుస్తకం నాలుగేళ్లు పూర్తికాక ముందే రెండో ముద్రణకు రావడం విశేషం. మొదటి పుస్తకంలో 42 మంది మహిళల గురించి రాశారు. రెండో పుస్తకంలో మరో పదిమంది ధీరవనితల క్లుప్త చరిత్రలను జోడించి ప్రచురించారు రచయిత సయ్యద్ నశీర్ అహ్మద్. స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన, అశేష త్యాగాలు చేసిన ముస్లింలపై ఆయన గతంలో రాసిన పుస్తకాలు కూడా మంచి ఆదరణ పొందాయి.

1857లో లక్నోలో జరిగిన సిపాయిల తిరుగుబాటులోనూ ముస్లింలు కీలక పాత్ర వహించారు. వారిలో ముస్లిం మహిళలు సైతం ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో సాగిన పోరాటంలో పలువురు ముస్లిం నేతలు ప్రముఖ పాత్ర వహించారు. వారి గురించి కొంతైనా ప్రజలకు తెలుసు. ఆ పోరాటంలో పాల్గొన్న ముస్లిం మహిళల చరిత్ర మాత్రం చాలా మందికి తెలియదు. ఈ పుస్తకం ఆ ఖాళీని భర్తీ చేస్తుంది.

ఉద్యమాల విషయం అలా ఉంచి ముస్లిం మహిళలు ఉద్యోగాలు కూడా చేయరాదని నేడు ముస్లిం చాంధసులు, ఉగ్రవాద సంస్థలు తాఖీదులు జారీ చేస్తున్నారు. కాశ్మీరులో బురఖాలు ధరించలేదంటూ ముస్లిం మహిళలను హతమార్చుతున్నారు. ముస్లిం బాలికలు పాఠశాలలకు వెళ్లరాదని శాసిస్తున్నారు. మానవ సమాజంతోపాటు మత కట్టుబాట్లలో వస్తున్న, వచ్చిన మార్పులను గుర్తించడానికి ముస్లిం దేశంగా ప్రకటించుకొన్న ఇరాన్ ప్రస్తుత అధ్యక్షుడు ఖతామి లాంటి వారు సిద్ధపడినప్పటికీ ఛాందస భావాలు కలవారు మనదేశంలో ఆంక్షలు కొనసాగిస్తూనే ఉన్నారు. అమెరికా దురాక్రమణకు పాల్పడితే ప్రాణాలు ఒడ్డి అయినా తమ మాతృదేశాన్ని కాపాడుకొంటామని ఇరాకీ మహిళలు సాయుధులై ప్రదర్శనలు జరుపుతున్న విషయాన్ని మనం గమనించవచ్చు. మనదేశంలోని ముస్లిం మహిళలు కూడా ఆ పోరాట పటిమను, దృఢచిత్తాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటంలో చూపెట్టారు. వారి ధైర్యసాహసాలను పాఠకుల కళ్ల ముందు ఆవిష్కరింపచేస్తుంది సులభశైలిలో సాగిన ఈ పుస్తకం. చరిత్రను శోధించి, తాను సేకరించిన సమాచారాన్ని సులభమైన శైలిలో అందించడంలో మంచి కృషి చేశారు రచయిత.

- నమ్రత

నవీన్ రచనా ప్రస్థానం

నవీన్ రచనలపై వెలువడిన విమర్శనా వ్యాసాలు, సమీక్షలతో కూడుకున్న పుస్తకం 'అంపశయ్య నవీన్ సాహితీ ప్రస్థానం' జనవరి 31న హైదరాబాద్‌లో ఆవిష్కరించబడింది. నవలా రచనలో ప్రఖ్యాతుడైన నవీన్ మంచి కథకుడు, మంచి విమర్శకుడు కూడా. ఆయన ఇప్పటి వరకు 25 నవలలు, రెండు సంపుటాలు విమర్శా వ్యాసాల గ్రంథం ప్రచురించారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఇంత విస్తృతంగా రాసిన రచయిత వీరొక్కరే అని చెప్పవచ్చు.

నవీన్ రచనలపై ప్రఖ్యాత విమర్శకులు రాసిన వ్యాసాలను రెండు వందల నలభై పేజీల పుస్తకంలో సంపాదకులు ఘంట రామారెడ్డి, ఎం. సత్యనారాయణరెడ్డిలు పొందు పరిచారు. నవీన్ రచనల గురించి ప్రఖ్యాత విమర్శకులు వాసిన వ్యాసాల్లోంచి మచ్చుకు కొన్ని చూడండి: 'అంపశయ్యలోని ఇతివృత్తం, వాతావరణం, పాత్రలు, చిత్రణ, శైలి వాటికవే విశిష్టత కలవిగా, సమాజ జీవితంలోని అతి ముఖ్య విభాగమైన ఉన్నత విద్యారంగానికి తీసి చూపిన ఎక్స్‌రేగా రూపొందిన ఈ రచనకు మరే రచనకూ లేని ప్రత్యేకతను తెచ్చి పెట్టాయి' అని చలసాని ప్రసాదరావు తమ వ్యాసంలో రాశారు. అలాగే ఇదే నవల గురించి కాత్యాయనీ విద్మహే రాస్తూ 'చైతన్య స్రవంతి శిల్ప ప్రయోగంలో సఫలమైన నవల అంపశయ్య' అని అన్నారు. మరో నవల 'ముళ్ళపొదలు' గురించి ఆర్.ఎస్. సుదర్శనం రాస్తూ 'ఈ నవలలో నేటి యువతరం, వారి కలలూ, అన్వేషణలూ, యదార్థంతో తలపడి వారు చేరే గమ్యస్థానాలూ ఒక సహజ ధోరణిలో చిత్రించబడినాయి. నవలకు ప్రాణం ఇందులోని ఐరనీ' అని తెలిపారు. ఇంకో నవల 'అంతఃస్రవంతి' గురించి కె.పి. అశోక్ కుమార్ 'సమకాలీన జీవన చిత్రణను అద్భుతంగా చిత్రీకరించిన అంతఃస్రవంతి నవల తెలుగు విశ్వవిద్యాలయంచే ఉత్తమ నవల పురస్కారాన్ని అందుకుంది' అని రాశారు. దాశరథి రంగాచార్య సూచించిన పేరుతో వెలువడిన నవల 'చీకటి రోజులు.' ఈ నవల గురించి ఇండియాటుడే అసోసియేట్ ఎడిటర్ జి. రాజశుక 'చీకటి రోజులు నవల తెలుగుభాషకే కొత్త అనిపించేంత విలక్షణ సాహితీ రూపాన్ని సంపాదించుకొని ఆకర్షించింది' అని అన్నారు. కె.వి. రమణారెడ్డి 'ఉమెన్స్ కాలేజీ' గురించి రాస్తూ 'వాస్తవికతా వాదానికి సన్నిహితంగా పాత్రలనూ, సంఘటనలనూ మలిచి వాటికి విశ్వసనీయతనూ, పటుత్వాన్ని కలిగించగలగడం సులభమేమీ కాదు' అని అన్నారు. గత సంవత్సరం విడుదలైన 'బాంధవ్యాలు' నవల గురించి శ్రీ విరించి 'తెలుగులో సమగ్రమైన నవలలు ఇటీవల రావటం లేదన్న అభిప్రాయాన్ని వమ్ముచేయడానికి నవీన్ వెలువరించిన బాంధవ్యాలతో కూడిన నవలాత్రయం సంసిద్ధం అయింది' అని అభిప్రాయ పడ్డారు. నవలాత్రయం అంటే వేరువేరు పాత్రలు, కథలతో కూడిన వేర్వేరు నవలలే. అంతే తప్ప 1,2,3 విభాగాలుగా వచ్చినవి కావు. దేనికవే చదువుకోవచ్చు. మూడింటిని చదివిన వారికి తెలంగాణలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు 1944 నుంచి నేటి దాకా కూలంకషంగా అర్థమవుతాయి. మూడో నవల 'చెదిరిన స్వప్నాలు' ఈ ఏడాది డిసెంబరు 24న విడుదల కానున్నది.

నవీన్ కొత్త నవల 'కాలరేఖలు' గురించి ఈ పుస్తకం మొదటి పేజీల్లోనే ఇచ్చారు. ఇంకా మార్కెట్‌లోకి రాక ముందే ఈ నవలను రచయిత నుంచి చాలా మంది పాఠకులు కొనుక్కున్నారు. సమగ్ర సమాచారంతో కూడిన ఈ పుస్తకంలో అచ్చు తప్పులు పంటికింది రాళ్ళే.

- కర్ర ఎల్లారెడ్డి

అంపశయ్య నవీన్ సాహితీ ప్రస్థానం,
సంపాదకులు: ఘంటరామారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి, **వెల :** రూ. 60,
ప్రతులకు: నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్

సావిత్రి, లక్ష్మి ఇతర తెగల వారిని వివాహం చేసుకొన్నందుకు శిక్షించారు. వారిని ఎవరూ వేలం పాడకపోవడంతో ఆరు గంటలపాటు పెద్దపెద్ద రాళ్ళను తలపై పెట్టుకొని నిలబడాలనే శిక్ష విధించారు. సుశీలను ఆమె భర్త రఘునాథ్ ఐదేళ్ళ క్రితం వదిలేయడంతో ఏడువేలకు నిహల్‌వాడి గ్రామానికి చెందిన రాజూ భిల్‌కు అమ్మారు. రాజు మొదట ఐదు వందల రూపాయలు చెల్లించాడు. మిగతా మొత్తాన్ని అనంతరం చెల్లించాడు. ఈ రకంగా చేయడాన్ని ఆమె వ్యతిరేకించకపోవడంతో ఆమె వైపు నుంచి ఎలాంటి ఫిర్యాదులూ లేవు.

బసంత పరిస్థితి మరీ దారుణంగా ఉంది. తన భర్త చంపాలాల్ భిల్ దగ్గరకు వెళ్ళేందుకు తిరస్కరించడమే ఆమె చేసిన నేరం. అతనితో ఆమె వివాహమై పదకొండు నెలలయింది. ఆమెను కాపురానికి పంపనందుకు పంచగంగ సభ్యులు ఆమె తండ్రి భగవాన్ భిల్‌కు పదివేల రూపాయల జరిమానా విధించారు. పేదవాడైన భగవాన్ ఆ డబ్బు చెల్లించేందుకు తన రెండు ఎకరాల భూమిని తాకట్టు పెట్టేందుకు సిద్ధమయ్యాడు. దానితో ఆయనను అక్కడి నుంచి వెళ్ళిపొమ్మని చెప్పి బసంతను అమ్మకానికి పెట్టారు. అక్కడి పురుషులు కాంక్షతో చూసే చూపులను, వెకిలి నవ్వులను భరిస్తూ ఆమె లజ్జాభారంతో కుంగిపోవలసి వచ్చింది. పంచగంగ సభ్యులు తన తలపై ఉన్న పైటకొంగును తొలగించి, కిందకు జార్చమని ఆదేశించారని ఆమె చెప్పారు. "నన్ను ద్రౌపదిని చేశారని" ఆమె అన్నారు. "అయితే ఈ ద్రౌపదిని తలపై పెద్ద బరువును మోస్తూ పదునైన రాతిపై నిలబడమన్నారు." తనను వేలం వేస్తున్నప్పుడు అక్కడ పోలీసులు కూడా ఉన్నారని బసంత చెప్పారు. "ఆమెను మానసికంగా హింసించారు. ఆమె స్త్రీత్వాన్ని భిల్ పురుషుల ముందు బహిరంగంగా నిలబెట్టారని" షా అన్నారు.

"లౌడ్ స్పీకర్‌లో జరిగిన వేలాన్ని మేము విన్నాము. వేలం వేసేవారు పాంచ్ హజార్... పాంచ్ హజార్... పాంచ్ హజార్... ఏక్ (ఐదువేలు... ఐదువేలు... ఐదు వేలు.. ఒకటవసారి) అంటూ అరవడాన్ని విన్నామని" పంచాయతి జరిగిన ప్రదేశానికి సమీపంలోనే నివశిస్తున్న వహర్‌లాల్ బరేలా చెప్పారు. అనేక మంది పాటలో పాల్గొన్నారు. అయితే 21 ఏళ్ళ ఖర్‌బార్ భిల్ అత్యధికంగా ఎనిమిది వేలకు పాడాడు. ఆమె ఏడ్చింది. అరిచింది. మంత్రికి ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రయత్నించింది. అయితే అందులో ఆమె విఫలమయింది. పంచగంగ నిర్ణయాన్ని ఆమోదించనందుకు ఆమె ఒక చెయ్యి ఎత్తిపెట్టి ఒంటి కాలిపై నిలబడాల్సి వచ్చింది. అందరూ విందు భోజనం ఆరగిస్తూ ఆమెకు తిండి పెట్టకుండా మాడ్చారు. తన తలమీద ఉన్న రాయిని మోస్తూనే తనను కొన్న వ్యక్తి భుజాలపై చేతులు వేసి అనేక గంటలపాటు ఉండవలసి వచ్చింది.

ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా దేవకి తిరుగుబాటు చేసింది. అయితే ఆమెను కొనుగోలు చేసిన వ్యక్తి మొండిగా వ్యవహరించాడు. అతడు దేవకిని తన చేతుల్లోకి లాక్కోగా ఆమె తిరగబడ్డారు. ఆమె ప్రవర్తనను అక్కడి వారు తీవ్రంగా ఖండించారు. దానికి శిక్షగా ఆమె పెద్ద బండరాయిని తలపై పెట్టుకొని రోజంతా నిలబడవలసి వచ్చింది.



"జరిమానాగా వసూలు చేసిన డబ్బును, మహిళలను అమ్మగా వచ్చిన డబ్బును పంచగంగ విందులు, వినోదాలకు ఉపయోగించింది'' అని ఆ కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ తెలిపారు. అక్కడ మహిళలను అమ్మడంగానీ, వేలం వేయడంగానీ జరగలేదని, వధువుకు వెలకడుతూ ఓలి చెల్లించే ఆచారం ఆ తెగలో ఉన్నదని కలెక్టర్ శ్రీవాస్తవ చెప్పారు. అది వరకట్న చట్టం కింద నేరం కిందికి వచ్చినప్పటికీ మన సమాజంలో ఇది జరిగేదేనని ఆయన అన్నారు. "పంచగంగ మాకు ముందుగా తెలియజేయలేదు. బమానియా నా దగ్గరకు వచ్చిన తరువాతనే నాకీ విషయం తెలిసింది. వాస్తవానికి ఇది జరిగినట్లు ఎవ్వరికీ తెలియదు'' అని శ్రీవాస్తవ తెలిపారు. "తెగల పంచాయతుల ఆచారాన్నునసరించి తనకు కేవలం జరిమానా విధిస్తారనే ఉద్దేశంతోనే దేవకి అక్కడికి వెళ్ళారు."

బండరాయిని మోస్తున్న దేవకి

అయితే షా దీనికి అంగీకరించలేదు. "ఓలి అనేది వేరు. ఇక్కడ వేలం పాడుకొనేందుకు వీలుగా ఆ యువతులను ప్రజల ముందు నిలిపారు. ఇది స్త్రీత్వానికే తీరని అవమానం. వారిని వస్తువుల మాదిరిగా అమ్మకానికి పెట్టారు." అక్కడ మంత్రి ఉన్నారంటే ఈ ఆటవిక చర్యకు ప్రభుత్వ 'మౌన అంగీకారం' తెలిపినట్లేనని షా అభిప్రాయ పడ్డారు. మంత్రిని సమర్థించేందుకు శ్రీవాస్తవ ఏమాత్రం ఆలస్యం లేకుండా ముందుకొచ్చారు. "ఆయన ఈ జిల్లా మంత్రి. ఆయనను నిర్వాహకులు దీనికి ఆహ్వానించారు. ఆయన అక్కడి నుంచి వెళ్ళేవరకూ ఎవ్వరూ ఎలాంటి ఫిర్యాదూ చేయలేదు."

దేవకిని లఖన్ కబంద హస్తాలనుంచి పోలీసులు కాపాడారు. ఒక నెల సెలవు అనంతరం తిరిగి వచ్చిన తన భర్త వెనుక దేవకి భయంభయంగా నిలబడి ఉన్నారు. బసంతను కూడా పోలీసులు ఖర్‌బారా చెర నుంచి కాపాడారు. అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. బసంత ఆమె తల్లిదండ్రుల దగ్గరకు తిరిగి వచ్చారు. దిగ్భ్రాంతికి గురైన భగవాన్ పంచాయతీ అనంతరం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయనను వివరణ కోరగా ఇలా ప్రజలకు జరిమానాలు విధించడం, మహిళలను వేలం వేయడం భిల్లు చరిత్రలోనే ప్రప్రథమమని చెప్పారు. త్వరలోనే ఆమెకు మేము మరో వ్యక్తితో వివాహం చేయబోతున్నామని తల్లి సాగర్‌బాయి తెలిపారు. గిరిజనులలో వివాహాలు, పునర్వివాహాలు సర్వసాధారణమే.

ఐ.పి.సి. సెక్షన్లు 366, 368,149,506,342,498 కింద మూడు వేరువేరు కేసుల్లో 20 మందిని అరెస్టు చేసినట్లు ఖాండ్వా పోలీసు సూపరింటెండెంటు జి. అఖేటో సేమా చెప్పారు. ప్రధాన నిందితులుగా సర్పంచ్ విక్రమ్ మోరే, నావల్ సింగ్, ప్రతాప్ భిల్, హరి భిల్, సీతారాం భిల్, లఖన్ భిల్‌ను అరెస్టు చేశారు. వారు ఓలి కింద వేలంలో ఐదువేల ఐదువందల రూపాయలు చెల్లించినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో మధ్యప్రదేశ్ మహిళా కమిషన్ కూడా కలుగ చేసుకుంది. ఈ సంఘటనపై పూర్తి సమాచారాన్ని అందించవలసిందిగా కమిషన్ ఛైర్ పర్సన్ సవితా ఈనామ్‌దార్ ఖాండ్వా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్‌కు ఆదేశించారు.

బమానియా వెంటనే ఫిర్యాదు చేయడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆపగలిగారు. ముస్లింలను వివాహమాడిన 30 మంది, షెడ్యూల్డ్ కులాల వారిని వివాహమాడిన నలుగురు, కాచ్చీ పటేళ్ళను వివాహమాడిన ఇద్దరు భిల్ యువతులకు సంబంధించి పంచాయతీ జరపాలని భిల్ నాయకులు పథకాలు రూపొందిస్తున్నారు. ఆ యువతులను కూడా వేలం ద్వారా భిల్లుల్లోకి తేవాలని వారు భావిస్తున్నారు.

◆

పదాల వెనుకా..

కొండబాబు



మంత్రిగారు ప్రసంగిస్తున్నారు.

"మా ప్రభుత్వం అభివృద్ధికే కట్టుబడి ఉందని మీకు తెలుసు. పెద్దపెద్ద రోడ్లు.., ఫ్లైఓవర్లు, నిర్మిస్తున్నాం. అభివృద్ధిలో ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పిస్తున్నాం. మరిన్ని మెరుగైన సాగునీటి వసతుల కోసమే సాగునీటి సంఘాలు ఏర్పాటుచేశాం. కాల్వల అభివృద్ధిలో రైతులకు భాగస్వామ్యం కల్పించాం. అలాగే విద్యానందులు, ఆస్పత్రుల అభివృద్ధిలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టాం.." సాగిపోతోంది ప్రసంగం.

కార్యకర్తలు చప్పట్లు కొట్టారు. ప్రజలూ కొట్టారు. ఇలాంటి ప్రసంగాలు ఇక్కడా అక్కడా అని లేదు... అన్నిచోట్లా వినబడుతుంటాయి. రేడియోలు, టీవీలోనూ...

* * *

పత్రికల్లో 'మురికివాడల అభివృద్ధికి చర్యలు' అనేలాంటి శీర్షికలు చూస్తాం. అంటే.. మురికివాడలను ఇంకా పెంచుతారా? మురికివాడల్లో మురికిని ఇంకా అభివృద్ధి చేస్తారా?.. అనే జోకులు ఈ తరహా శీర్షికలు చూసినపుడు కొందరు వేస్తుంటారు. పదానికి అర్థ విపరిణామం కల్పించి నవ్వుకోవడం ఇది. వాస్తవంగా ఆ పదం ఏ ఉద్దేశంతో వాడారో మనందరకూ తెలుసు.

కానీ సీరియస్‌గానే ఇలాంటి అర్థపరిణామాలు, విపరిణామాలు సంభవిస్తుంటాయి.

అనేక పదాల వాస్తవార్థాలకు అర్థపరిణామం, విపరిణామం కలగడంలో పాలకవర్గ భావజాలం పనిచేస్తుందని గతంలో చెప్పుకున్నాం. ఉపోద్ఘాతంలో పేర్కొన్న మంత్రిగారి ప్రసంగంలో కొన్ని పదాల వాస్తవార్థం, ప్రస్తుత ఆచరణ నుంచి మారినవాటి పరిణామార్థంలో పరిశీలించాల్సి ఉంది.

ప్రసంగంలో 'అభివృద్ధి' అనే మాట పదేపదే వాడారు. అంటే మంత్రిగారి ఉద్దేశంలో 'అభివృద్ధి' అంటే నిర్మాణాలు- రోడ్లు, ఫ్లైఓవర్లలాంటివి కానీ అత్యధిక ప్రజలు వాస్తవంగా కోరుతున్న 'అభివృద్ధి' వేరు. ఉపాధి, కూడు, గూడు, చదువులు, వైద్యం ఇత్యాదులు.. ఆ తర్వాతే ఇతరత్రా సౌకర్యాలు, వసతులు.. పెద్ద రోడ్లు లాంటివి. ఇవి సామాన్యుల ప్రాధాన్యతలు. మంత్రిగారు చెప్పే ప్రాధాన్యతల క్రమం వేరు. వారంటున్న అభివృద్ధి వేరు. కొన్ని సార్లు కాస్తహెచ్చు తగ్గులతో రెండు ప్రాధాన్యతలనూ చేపట్టాలి. కాని అది జరగడం లేదు.

అభివృద్ధిలో 'భాగస్వామ్యం' అంటే ప్రజల ప్రాధాన్యతలు, నిర్ణయాధికారంలో భాగం కల్పించడమనేది అందరికీ తెలిసిన అర్థం. అంటే ఏమి కావాలో వారే నిర్ణయించుకోవడం కేటాయింపులను వారే ఖర్చు చేయడం, పనులు పూర్తి చేయడం అయితే మంత్రిగారి ఉద్దేశంలో అభివృద్ధికి కావలసిన నిధులను యూజర్ ఛార్జీల పేరున ప్రజలందరూ చెల్లించడం. అంటే ప్రభుత్వం కేటాయింపులలో తగ్గించడం, ప్రజలకే ఆ మేరకు భరించమనడం ప్రజలు అర్థం చేసుకునేది వేరు. ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం వాస్తవంగా జరగబోయేది వేరు. జరిగిన దాన్ని బట్టి కాలక్రమేణా అర్థాలు కూడా మారిపోతుంటాయి. కొన్ని పదాల విషయంలో 'మాటల వెనుక ఉద్దేశాలుంటాయన్న' శాస్త్రీయ విశ్లేషణలో ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. భాషాశాస్త్ర పరంగా చూసినపుడు కూడా పదాల వెనుక ఫిలాసఫీ దాగి ఉంటుంది. ఆయన పదాలకు స్పిరిట్ కూడా ఉంటుంది. ఈ విషయాలను మరోమారు చర్చించుకుందాం గానీ తొలుత ఈ పదాలు మారిన అర్థాలతో వాడటం క్రమేనా విస్తరిస్తుంది. జన బాహుళ్యంలో 'వాడుక పదంగా' మారిపోతుంది. తర్వాత ఆ పదం వెనుక గల ఉద్దేశాలు 'న్యాయసమ్మతం'గా చలామణి అవుతాయి. అంటే పదాల వెనుక వున్న ఫిలాసఫీ కూడా ప్రచారంలోకొస్తుంది. ఒప్పించబడుతుంది. తద్వారా పాలకవర్గ ప్రయోజనాలు నెరవేరుతాయి. కావున పదాల అర్థాలను వాడుకలో సరిగ్గా గమనించకపోతే ఎవరో భాషలు మన భాషలుగా ప్రచారం అవుతాయి తస్మాత్ జాగ్రత్త ◆

పాఠక స్పందన

కవర్ స్టోరీ బాగుంది

ఫిబ్రవరి 9 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన కవర్‌స్టోరీ 'ఈశాన్య ప్రాంత మణిపూస త్రిపుర' బాగుంది. త్రిపుర అందచందాలను గురించి, వామపక్ష ప్రభుత్వ హయాంలో సాధించిన అభివృద్ధిని గురించి చక్కగా వివరించారు. ప్రకృతి అందచందాలతో ఈశాన్య ప్రాంతానికే మణిపూసగా త్రిపుర అభివృద్ధి చెందడం ఆనందం కల్గించింది. అలాగే ఫిబ్రవరి రెండవ తేదీ సంచికలో టూరిస్టు గైడ్ శీర్షికన ప్రచురించిన ప్రాచీన జైన క్షేత్రం దానవులపాడు ఎంతగానో అలరించింది. ఆ ప్రదేశం విశేషాలను చక్కగా వివరించిన రచయితకు ధన్యవాదాలు.

- మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

విజ్ఞానదాయకం పలుకుబడి

ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన పలుకుబడి శీర్షిక విజ్ఞానదాయకంగా ఉంటోంది. ఈ వారం సంచికలో ప్రచురించిన 'దేశమంటే..' చాలా వివరణాత్మకంగా ఉంది. మత దురహంకార ప్రచారాలను పూర్వ పక్షం చేస్తూ మా బోటి వారికి కనువిప్పుగా ఉంది. చాలా సంతోషం కల్గించింది. రచయితకు ధన్యవాదాలు.

- పి. ప్రభాకరరావు, హైదరాబాద్

డాక్టర్ సలహాలు ఇవ్వడంలేదు

ఆదివారం అనుబంధంలో ఈ మధ్యకాలంలో డాక్టర్ సలహాలు ఇవ్వడం లేదు. వాటిని తిరిగి పునరుద్ధరిస్తే బాగుంటుంది. పాఠకుల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూసే ఆ శీర్షికను కొనసాగించగలరు.

ప్రమీలారాణి, గుంటూరు